JAYABHERIDAILY.COM
జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రభాత జయభేరి
ప్రజల పక్షాన అక్షర యజ్ఞం
ఎడిటర్ మోతె రఘు తిరుపతి రెడ్డి
మేడ్చల్ - మల్కాజిగిరి । మంగళవారం 30-06-2026
Medchal - Malkajgiri । Tuesday 30-06-2026
Follow: jayabherinews
సంపుటి : 03 । సంచిక : 29
పేజీలు : 8 । వెల : 5
Vol. 03 । Issue 29 । Pages : 8 । ₹: 5

విలేకర్లు కావలెను
మీకు జర్నలిజంలో ఆసక్తి ఉందా?
సమస్యల్ని ప్రశ్నించేందుకు సరైన అస్త్రం కోసం ఎదురు చూస్తున్నారా?
మీకు అవకాశం కల్పించేందుకు మేము సిద్ధంగా ఉన్నాం..!
ప్రభుత్వానికి ప్రజలకి మధ్య వారధిగా ఉంటూ..
డిజిటల్ మీడియా రంగంలో సరికొత్త హంగులతో మీ అరచేతిలో...
"జయభేరి" తెలుగు దినపత్రిక.. నీకో చక్కని వేదికగా నిలుస్తుంది...
9391 544 889
call me
jayabheripaper@gmail


## కొడంగల్ లో కర్ణాటక ఓటర్లు

- సెదం నియోజకవర్గం నుంచి 11 వేల మంది కొడంగల్ లో ఓటర్లుగా ఉన్నారు
- కొడంగల్ లో 22 వేల డూప్లికేట్ ఓట్లు ఉంటే, 11 వేలు కర్ణాటక ఓటర్లు ఉన్నారు.
- సరిగ్గా అంతే మార్జిన్ తో ఆయన గెలిచారు. అంటే సీఎంకు ఈసీ ఫేవర్ చేసిందా?
- వన్ నేషన్, వన్ ఎలక్షన్, వన్ ఓటు అనే విధానం ఉండాలి
- తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత




జయభేరి, హైదరాబాద్ :

స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) పై మాకు చాలా అనుమానాలున్నాయి. సాధారణంగా ఎస్ఐఆర్ కు రిఫరెన్స్ ను ఈ ఏడాది జనవరి ఒకటో తేదీ నుంచి తీసుకోవాలి. కానీ 2025 జనవరి నుంచి వీళ్లు ఎస్ఐఆర్ కు రిఫరెన్స్ పాయింట్ తీసుకుంటున్నారు. ఏటా నిర్వహించే ఎస్ఎస్ఆర్ రిఫరెన్స్ పాయింట్ అయిన జనవరి 1 వ తేదీనే తీసుకోవాలి. కానీ అలా కాకుండా గతేడాది జనవరి 1 తేదీని ఎస్ఐఆర్ కు రిఫరెన్స్ పాయింట్ చేశారు. ఐతే మా భోదన్ లో పరిస్థితి ఎలా ఉందని తెలుసుకుంటే అక్కడ 7 వేలకు పైగా ఓట్లను తీసేశారని తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత అన్నారు. వాళ్లు షిఫ్ట్ అయ్యారా, చనిపోయారా? డూప్లికేషన్ ఓట్లు అనేది ఈసీ చెప్పటం లేదు. జనవరి 1, 2025 నుంచి ఇప్పటి వరకు ఏడాదిన్నరలో ఒక్క భోదన్ నియోజకవర్గంలో 7 వేల ఓట్లు డిలీట్ అయ్యాయి.



## మోడీ కేబినెట్లో కొత్తగా ఆ శాఖ..!

- ప్రక్షాళన వేళ సాయిరెడ్డి రిక్వెస్ట్..!

జయభేరి, న్యూఢిల్లీ :

కేంద్ర కేబినెట్ ప్రక్షాళనకు రంగం సిద్ధమవుతోంది. వచ్చే నెల మూడోవారంలో పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ఉన్నాయి. అంతకు ముందే కేబినెట్ లో మార్పులు, చేర్పులు చేయాలని ప్రధాని మోడీ భావిస్తున్నారు. ఇందుకోసం జాబితాను కూడా తయారు చేసుకున్నారు. అదే సమయంలో బీజేపీలోనూ కీలక మార్పులు చోటు చేసుకోబోతున్నాయి. అయితే కేంద్ర కేబినెట్ ప్రక్షాళన నేపథ్యంలో మరో కొత్త శాఖను ఏర్పాటు చేయాలని ప్రధాని మోడీకి వైసీపీ మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి ఇవాళ విజ్ఞప్తి చేశారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ కేబినెట్ పునర్వ్యవస్థీకరణను పరిశీలిస్తున్నందున, ఈశాన్య ప్రాంత అభివృద్ధి మంత్రిత్వ శాఖ తరహాలో ద్వీపకల్ప భారతదేశ ప్రణాళికాబద్ధమైన అభివృద్ధి కోసం ఒక ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలని విజయసాయిరెడ్డి కోరారు. మన తీరప్రాంత, ద్వీపకల్ప రాష్ట్రాల కోసం ఏర్పాటు చేసే ఒక ప్రత్యేక సంస్థ, సముద్ర వాణిజ్యం, ఓడరేవులు, తయారీ, పర్యాటకం, నీలి ఆర్థిక వ్యవస్థ, లాజిస్టిక్స్‌ను అభివృద్ధికి పనికొస్తుందని సాయిరెడ్డి తెలిపారు. ఇది వికసిత్ భారత్ దిశగా భారతదేశ ప్రయాణాన్ని వేగవంతం చేయడమే కాకుండా, సోనే కి చిడియా (బంగారు పక్షి)గా తన వారసత్వాన్ని తిరిగి పొందడంలో కూడా సహాయపడుతుందని ప్రధాని మోడీకి సాయిరెడ్డి తెలిపారు. సాయిరెడ్డి చేసిన ఈ విజ్ఞప్తిని ప్రధాని మోడీ ఏమేరకు అంగీకరిస్తారో మరికొద్ది రోజుల్లో తేలిపోనుంది. గతంలో వైసీపీ విపక్షంలో ఉన్నప్పుడే ప్రధాని కార్యాలయంలో విజయసాయిరెడ్డికి ఓ రేంజ్ లో యాక్సెస్ ఉండేదని ప్రచారం ఉంది. వైసీపీ అధికారంలోకి వచ్చాక అది మరింత పెరిగింది. ఇప్పుడు వైసీపీని వీడటమే కాకుండా ఎంపీ పదవి కూడా వదులుకున్న సాయిరెడ్డికి ఆ తర్వాత మోడీని కలిసే అవకాశమే రాలేదు.

## రైతు భరోసా పంపిణీ



- మధిరలో సీఎం రేవంత్ రెడ్డి సభ రద్దు
- కుండపోత వానలు కురుస్తుండడంతో సభ రద్దు
- హైదరాబాద్ శిల్పకళా వేదికలో రైతు భరోసా నిధుల విడుదల కార్యక్రమం

జయభేరి, హైదరాబాద్ :

మధిరలో మంగళవారం జరగాల్సిన సీఎం రేవంత్ రెడ్డి సభ రద్దు అయింది. భారీ వర్షాల నేపథ్యంలో వాతావరణం సహకరించకపోవడంతో సభను రద్దు చేస్తున్నట్లు ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. రైతులకు పెట్టుబడి సాయం కింద.. రైతు భరోసా నిధులను విడుదల చేసేందుకు మధిరలో రైతు ఆశీర్వాద సభను నిర్వహించేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేయగా.. ప్రతికూల వాతావరణ పరిస్థితులు అడ్డంకిగా మారాయి. దీంతో హైదరాబాద్ నుంచే సీఎం రేవంత్ రెడ్డి నిధులు విడుదల చేయనున్నారు. తెలంగాణ రైతులకు శుభవార్త చెబుతూ.. నేడు రైతు భరోసా నిధులను విడుదల చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసింది. ఈ నేపథ్యంలోనే మంగళవారం నుంచి అర్హులైన అన్నదాతల ఖాతాల్లోకి డబ్బులు జమ కానున్నాయి. అయితే ఈ రైతు భరోసా నిధుల విడుదల కోసం ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సొంత నియోజకవర్గమైన మధిరలో.. రైతు ఆశీర్వాద సభ పేరుతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సభ నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయగా.. ఆ సభ చివరి నిమిషంలో రద్దు అయింది. భారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయన్న వాతావరణ శాఖ హెచ్చరికలతో ప్రభుత్వ వర్గాలు ఈ సభను రద్దు చేశాయి. అయితే సీఎం రేవంత్ రెడ్డి.. హైదరాబాద్ నుంచి రైతు భరోసా నిధులను రైతుల అకౌంట్లలో వేయనున్నారు. మధిర నియోజకవర్గంలోని చింతకాని మండలం జగన్నాథపురం వద్ద మంగళవారం రోజున రైతు ఆశీర్వాద సభ నిర్వహించేందుకు ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసింది. ఈ క్రమంలోనే సోమవారం రోజున సభాస్థలిని పరిశీలించిన డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క.. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి.. సీఎం రేవంత్ రెడ్డి సభను రద్దు చేస్తున్నట్లు వెల్లడించారు. గత 2 రోజులుగా ఆ ప్రాంతంలో కుండపోత వానలు కురుస్తుండడంతో వాతావరణం అనుకూలించడం లేదని.. దీంతో సభను రద్దు చేసే నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. భారీ వర్షాలకు సభా ప్రాంగణం మొత్తం వరద నీటితో నిండిపోయినట్లు గుర్తించారు. ఇక ఈ రైతు ఆశీర్వాద సభ రద్దు కావడంతో.. త్వరలోనే ఆ ప్రాంతంలో రైతు భరోసా ఆత్మీయ సభను నిర్వహిస్తామని మంత్రులు స్పష్టం చేశారు. దాదాపు లక్ష మందితో రైతు ఆశీర్వాద సభను నిర్వహించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకోగా.. అందుకు తగ్గట్లుగా ఏర్పాట్లు కూడా చేశారు. ఈ నేపథ్యంలోనే ఈ కార్యక్రమాన్ని హైదరాబాద్‌కు తరలించారు. మంగళవారం సాయంత్రం హైదరాబాద్ శిల్పకళా వేదికలో రైతు భరోసా నిధుల విడుదల కార్యక్రమాన్ని చేపట్టనుండగా.. అక్కడి నుంచే సీఎం రేవంత్ రెడ్డి నిధులను రిలీజ్ చేయనున్నారు.



## జంట జలాశయాల గేట్ల ఎత్తివేత

- ఎవరి ప్రయోజనాల కోసమంటు ప్రజల ఆగ్రహం!
- ఫామ్ హౌస్లను కాపాడేందుకేనా?
- ప్రజల డిమాండ్ ఇదే.. పూర్తిగా నిండే వరకు ఆగాలి

జయభేరి, హైదరాబాద్ :

నగరంలో ఒకవైపు తాగునీటి ఎద్దడి ఇంకా కొనసాగుతుండగానే, జంట జలాశయాలు పూర్తిగా నిండకముందే హిమాయత్ సాగర్, అజీత్ నగర్ వద్ద ఉన్న హిమాయత్ సాగర్ జలాశయం గేట్లు ఎత్తడం తీవ్ర వివాదాస్పదంగా మారింది. అధికారులు తీసుకున్న ఈ నిర్ణయంపై స్థానిక ప్రజలు, నగరవాసులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. తాగునీటి ఎద్దడి వేళ.. నీటి వృథా ఎందుకు? హైదరాబాద్లో ఈ సీజన్లో ఇప్పటివరకు ఆశించిన స్థాయిలో వర్షాలు కురవలేదు. నగరంలోని పలు ప్రాంతాలకు వాటర్ బోర్డ్ అధికారులు ఇప్పటికీ ట్యాంకర్ల ద్వారానే తాగునీటిని

...మిగతాది 2 లో

## బీఆర్ఎస్ దోపిడీతో తెలంగాణ విధ్వంసం

- లక్షల కోట్ల అప్పులు మిగిల్చిన బీఆర్ఎస్
- మాధవ సేవ - మానవ సేవే ఇందిరమ్మ ప్రభుత్వ లక్ష్యం
- రాష్ట్రాన్ని మేము నెంబర్ వన్ గా నిలబెడతాం
- ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

జయభేరి, హైదరాబాద్ :

బీఆర్ఎస్ పాలకులు ఆర్థిక, సామాజిక దోపిడీకి పాల్పడి రాష్ట్రాన్ని విధ్వంసం చేశారని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తీవ్రస్థాయిలో మండిపడ్డారు. పాలను తమ కుటుంబం కోసం తమ నలుగురి కోసం అన్నట్లుగా పదేళ్లు చేశారని ఆయన మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్ర సంపదను నలుగురు కుటుంబ సభ్యులు దోచుకొని ఆ డబ్బుతో నాలుగు చానళ్లు పత్రికలు సోషల్ మీడియా ద్వారా అబద్ధాలు పోగేసి ప్రజా ప్రభుత్వం పై దుష్ప్రచారం చేస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం నాడు ఉపముఖ్యమంత్రి సతీసమేతంగా ఎర్రుపాలెం మండలంలోని జమలాపురం వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ధ్వజస్తంభ ప్రాణప్రతిష్ట




మహా కుంభాభిషేక ఉత్సవాల్లో ఆయన పాల్గొన్నారు. ఆలయానికి వచ్చిన ఉప ముఖ్యమంత్రి దంపతులకు వేద పండితులు, అర్చకులు అధికారులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉండాలని ఆయన వెంకటేశ్వర స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.





## వ్యూహం మార్చిన గులాబీ బాస్

- కీలక నిర్ణయం - కలిసొచ్చేనా..
- గ్రేటర్ లో పాగా కోసం హోరా హోరీ

జయభేరి, హైదరాబాద్ :

తెలంగాణ రాజకీయాలు ఆసక్తి కరంగా మారుతున్నాయి. కాంగ్రెస్ బీఆర్ఎస్ పోటా పోటీగా ప్రజల్లోకి వెళ్లే ప్రయత్నం చేస్తున్నాయి.




## గేరు మార్చిన సీఎం చంద్రబాబు

- కీలక నిర్ణయం- ఇక నుంచి..!!

జయభేరి, విజయవాడ, జూన్ 29 :

ఏపీ రాజకీయాలు ఆసక్తి కరంగా మారుతున్నాయి. స్థానిక సంస్థల ఎన్నికలకు ఏపీ ప్రభుత్వం సమా యత్తం అవుతోంది. ఇందు కోసం సీఎం చంద్రబాబు కొత్త నిర్ణయాలు అమలు చేస్తున్నారు. నేరుగా జిల్లాల పర్యటనలకు సిద్ధం అవుతున్నారు. ప్రభుత్వ కార్యక్రమాలను అమలు చేస్తూ.. ప్రజల్లోకి వెళ్లి వివరించాలని నిర్ణయించారు. అందులో భాగంగా వరుసగా అయిదు జిల్లాల పర్యటనల ద్వారా సీఎం చంద్రబాబు రాజకీయంగా పట్టు పెంచుకునే ప్రయత్నం చేస్తున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు కీలక నిర్ణయం తీసుకున్నారు. తన మంత్రులకు.. పార్టీ నేతలకు పదే పదే జనంతో మమేకం కావాలని సూచిస్తున్నారు.

▶▶ మొదటిపేజీ తరువాయి

## కొడంగల్ లో కర్ణాటక ఓటర్లు

ఈ 7 వేల ఓట్లకు సంబంధించి స్పష్టమైన క్లారిటీ ఇవ్వాలని మేము ఈసీ ని కోరుతున్నాం. సినిమా యాక్టర్ ప్రకాష్ రాజ్ కి మూడు రాష్ట్రాల్లో ఓటు ఉందని చెబుతున్నారు. ఆ ఓట్లను తొలగించేందుకు ఏడు ఏళ్లు పడితే భోదన్ లో మాత్రం ఏడాదిన్నరలో 7 వేల ఓట్లు తొలగించారు. ఒక నియోజకవర్గంలో 2 శాతం కన్నా ఎక్కువ ఓట్లను తొలగించాల్సి వస్తే తొలిగించే ప్రతి ఓటరుకు మూడుసార్లు నోటీసులు ఇవ్వాలని ఈసీ నిబంధన ఉంది. కానీ ఆ విధంగా ఎవరికీ నోటీసు ఇవ్వలేదు.
ఇస్తే ఈసీ దీని గురించి స్పష్టమైన సమాచారం ఇవ్వాలి. మా భోదన్ లో 7 వేల ఓట్లు తొలగించటంతో మేము మిగతా నియోజకవర్గాల్లో అలాగే జరిగిందా అన్న అనుమానంతో కొడంగల్ లో చెక్ చేశాం. అక్కడ కేవలం 808 ఓట్లు మాత్రమే డిలీట్ చేశారు. భోదన్ లో ఏడు వేలు ఎలా? కొడంగల్ లో 8 వందలు మాత్రమే ఎలా? కొడంగల్ లో దాదాపు 22, 433 డూప్లికేట్ ఓట్లు కూడా ఉన్నాయి. అందులో దాదాపు వెయ్యి వరకు మేము ప్రింట్ తీశాం. 2018 లో కొడంగల్ ఉన్న ఓట్ల సంఖ్యతో పోల్చుకుంటే 2023 నాటికి దాదాపు 30 వేల ఓట్లు పెరిగాయి. పైగా కొడంగల్ కు పక్కనే ఉన్న కర్ణాటకలోని సెడం అనే నియోజకవర్గం నుంచి 11 వేల మంది ఓటర్లు కొడంగల్ లో ఉన్నారు. సెడంలోనూ కొడంగల్ లోనూ 11 వేల మంది ఓటర్లు ఎలా ఉంటారని ప్రశ్నించారు. కొడంగల్ లో ఉన్న డూప్లికేషన్, అదే విధంగా సెడం కు సంబంధించిన 11 వేల ఓట్లు కలిపితే 33 వేల ఓట్లు అవుతున్నాయి.
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొడంగల్ లో దాదాపు 33 వేల ఓట్ల మెజార్టీతోనే గెలిచారు. అంటే డూప్లికేట్, అక్రమంగా రిజిస్టర్ చేసుకున్న ఓట్లతో గెలుపు, ఓటములు నిర్ణయించబడుతున్నాయి. దీన్ని బట్టి చూస్తే ఎన్నికల సంఘం ముఖ్యమంత్రికి ఏమైనా ఫేవర్ చేసిందా అనే అనుమానం వస్తోంది. రాష్ట్రంలోని రెండు నియోజకవర్గాల్లోనే ఇలా ఉంటే మిగతా నియోజకవర్గాల్లో పరిస్థితి ఏంటీ?కర్ణాటక నుంచి తెలంగాణకు డబ్బులు మాత్రమే కాదు. ఓట్లు కూడా ట్రాన్స్ ఫర్ అయ్యాయా? కేంద్రమంత్రి కిషన్ రెడ్డి మన దేశంలో వేరే దేశంలో వాళ్లకు ఓట్లు ఉండవద్దని అంటున్నారు. దానికి మేము అంగీకరిస్తాం. కానీ ఒక రాష్ట్రంలో ఓటు ఉన్న వాళ్లకు మరొక రాష్ట్రంలో ఉండవచ్చా? మీరు ఒక రాష్ట్రంలో వేరే దేశ పౌరుడి ఓటు తొలగిస్తే వాళ్లు మరొక రాష్ట్రానికి వచ్చి నమోదు చేసుకోరా? అసలు ఇంటర్ స్టేట్ లో ఓట్ల డూప్లికేషన్ ను ఏరివేసేందుకు ఈసీ దగ్గర మెకనిజమే లేదు.
అలాంటప్పుడు 14 వందల కోట్లు పెట్టి ఎస్ఐఆర్ చేయటం వల్ల ప్రయోజనం ఏంటీ? ఈ ఎస్ఐఆర్ ద్వారా దేశంలో డూప్లికేషన్ ఓట్లు ఉండకుండా ఫ్రీ అండ్ ఫెయిర్ ఎలక్షన్ నిర్వహించే పరిస్థితి రావాలి. వన్ నేషన్, వన్ ఎలక్షన్, వన్ ఓటు అనే పరిస్థితి ఉండాలి. కచ్చితంగా ఇంటర్ స్టేట్ మైగ్రేషన్, డూప్లికేషన్ అంశంపై దృష్టి పెట్టాలి.
అదే విధంగా దేశంలో ఉండే సంచార జాతుల వాళ్లకు ఏ విధంగా ఓటు ఇస్తారో చెప్పాలి? క ఇంట్లో ఉండే వాళ్లందరికీ ఓకే బూత్ లో ఓటు ఉండేలా చర్యలు తీసుకోవాలి. ఎస్ఐఆర్ ద్వారా ఇంటర్ స్టేట్ డూప్లికేషన్ ఓట్లను కూడా కట్ చేయాలి. లేదంటే ఎస్ఐఆర్ కు అర్థం ఉండదు. ఎస్ఐఆర్ అనేది పర్మినెంట్ సొల్యూషన్ గా ఉండాలని మేము కోరుతున్నాం. మాలాంటి కొత్త పార్టీకి ఇది చాలా ఇంపార్టెంట్. కచ్చితంగా ఫెయిర్ గా ఎన్నికల జాబితా సిద్ధం చేయాలని ఈసీని కోరుతున్నాం. మేము లేవనెత్తిన ప్రశ్నలన్నింటికీ ఈసీ సమాధానం చెప్పాలని వినమ్రంగా విజ్ఞప్తి చేస్తున్నామని అన్నారు.

## బీఆర్ఎస్ దోపిడీతో తెలంగాణ విధ్వంసం


అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి మాట్లాడుతూ.. ఇందిరమ్మ ప్రజా ప్రభుత్వం మాధవ సేవ మానవ సేవ అనే మన సంస్కృతి విలువలతో ముందుకు సాగుతోందని అన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రజల అవసరాలు తీర్చడం ద్వారానే ప్రజాస్వామ్యాన్ని పూర్తిగా నిలబెట్టగలమని భారత రాజ్యాంగం స్పష్టంగా చెబుతోందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ఇందిరమ్మ ప్రజా ప్రభుత్వం ఇదే లక్ష్యంతో ముందుకు వెళ్తోందని ఆయన స్పష్టం చేశారు.
బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనపై ఉప ముఖ్యమంత్రి తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. ఆనాటి ప్రభుత్వంలో ఒకరిద్దరు వ్యక్తులు రాష్ట్ర వనరులన్నింటినీ కొల్లగొట్టి, దోపిడీ చేశారని తీవ్రస్థాయిలో ఆరోపించారు. నాలుగు కోట్ల ప్రజల సంక్షేమాన్ని పక్కనబెట్టి, కేవలం నలుగురి సంక్షేమం, అభివృద్ధి కోసమే ఆనాడు బీఆర్ఎస్ నాయకులు ప్రయత్నించారని విమర్శించారు. ధనిక రాష్ట్రంగా ఉన్న తెలంగాణను బీఆర్ఎస్ ప్రభుత్వానికి అప్పగిస్తే.. ఆ నిధులన్నింటినీ కరిగించి మరో 8 లక్షల కోట్ల రూపాయల అప్పులను మిగిల్చారని డిప్యూటీ సీఎం ధ్వజమెత్తారు. ప్రస్తుత ప్రజా ప్రభుత్వం నిరుపేదల, మధ్యతరగతి కుటుంబాల అవసరాలను గుర్తిస్తూ అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని భట్టి విక్రమార్క వివరించారు.
రాష్ట్రంలో ఇల్లు లేని నిరుపేద ఉండకూడదనే ఉద్దేశంతో ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని ఆయన అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఒకేసారి నాలుగు పాయింట్ ఐదు లక్షల ఇందిరమ్మ ఇండ్లను తమ ప్రభుత్వం మంజూరు చేసిందని ఆయన గుర్తు చేశారు. ఇందుకోసం 22,500 కోట్ల రూపాయలతో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని ప్రజా ప్రభుత్వం చేపట్టిందని అన్నారు.
రాష్ట్రంలోని 1.06 కోట్ల కుటుంబాలకు ఉచితంగా సన్న బియ్యాన్ని అందిస్తున్నట్లు ఆయన తెలిపారు. మార్కెట్ లో కిలో రూ. 5055 ధర ఉన్నప్పటికీ, పేద కుటుంబాల్లో ఏ ఒక్కరూ కూడా నాణ్యమైన ఆహారానికి దూరం కాకూడదనే ఉద్దేశంతో ప్రతి వ్యక్తికి 6 కేజీల చొప్పున సన్న బియ్యాన్ని ఉచితంగా పంపిణీ చేస్తున్నట్లు ఆయన తెలిపారు. పేద, మధ్యతరగతి కుటుంబాలకు 200 యూనిట్ల వరకు ఉచిత కరెంట్ అందిస్తున్నట్లు తెలిపారు.
రాష్ట్రంలోని 53 లక్షల కుటుంబాలు ఉచిత విద్యుత్ పథకం ద్వారా లబ్ధి పొందుతున్నాయని ఆయన చెప్పారు. రాష్ట్రంలోని కొన్ని గ్రామాల్లో గ్రామాల్లో 90% కుటుంబాల కరెంట్ బిల్లు ప్రభుత్వమే ప్రతి నెల బిల్లులు చెల్లిస్తోందన్నారు. రాష్ట్రంలోని 30 లక్షల పంప్ సెట్లకు ఉచిత కరెంట్ అందిస్తున్నామని అన్నారు. దీనికోసం సంవత్సరానికి రూ. 14,000 కోట్లను ప్రభుత్వం డిస్కమ్‌లకు చెల్లిస్తోందన్నారు.
రాష్ట్ర మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకోవాలనే ఉద్దేశంతో ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కల్పించామని చెప్పారు. మహిళలు తీసుకునే టికెట్లకు సంబంధించిన నగదును ప్రభుత్వమే ఆర్టీసీకి చెల్లిస్తోందన్నారు. ఇప్పటి వరకు దాదాపు 10,600 కోట్ల రూపాయలను ఈ పథకం కింద ఆర్టీసీకి ఆర్థిక శాఖ చెల్లించడం జరిగిందన్నారు.

## పోషకాలున్న బియ్యం ఉత్పత్తులను ప్రారంభించిన మంత్రి ఉత్తమ్

**జయభేరి, హైదరాబాద్ :**

ప్రజల ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో ...సూక్ష్మ పోషక లోపాలను తగ్గించడంలో మెరుగైన పోషక విలువలు ఉన్న ఆహారంతోనే సాధ్యమని మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి అన్నారు. హైదరాబాద్ పార్క్ హయత్ లో టెక్నో సర్వ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మిల్లర్స్ ఫర్ న్యూట్రీషియన్ ,కెసిపి నూట్రీషియన్ సహకారంతో అన్ లాకింగ్ మార్కెట్ పొటెన్షియల్ అడ్వాన్సింగ్ పోర్టిఫికేసన్ రైస్ ఇన్ తెలంగాణ అండ్ ఏపీ కార్యక్రమాన్ని నిర్వహించారు.
కెసిపి న్యూట్రీషియన్ కు చెందిన పోషక విలువలు ఉన్న ఐదు కేజీల బియ్యం ఉత్పత్తులను సంస్థ సీఈవో శ్రీ వైష్ణవి తో కలిసి మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ఆవిష్కరించారు. హెచ్ఎంటి సోనామసూరి వంటి ప్రజాదరణ పొందిన బియ్యం అందుబాటులో ఉంచినట్లు సంస్థ సీఈవో శ్రీవైష్ణవి తెలిపారు. ఏపీ తెలంగాణలోని ప్రతి కుటుంబం ఆరోగ్యంగా ఉండేందుకు పోషకాలు ఉన్న బియ్యం ఉత్పత్తులను అందుబాటులో ఉంచినట్లు ఆమె తెలిపారు. దేశంలో మిల్లర్స్ పర్ న్యూట్రీషియన్ భాగస్వామ్యంతో పోషక విలువలు ఉన్న ఆహారం తీసుకోవాలంటూ అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

# ఆర్థిక నేరాలకు అంతం ఎప్పుడు..?



దేశవ్యాప్తంగా ఏడాదికి లక్షల మంది సైబర్ నేరగాళ్ల మాయాజాలంలో చిక్కుతుంటే, హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలోనే 30వేల ఫిర్యాదులు నమోదవుతున్నాయి. రోజూ సగటున రూ.కోటి నేరగాళ్ల పరం అవుతుండటమే కాదు. ఆ సొమ్ము సరిహద్దులు దాటిపోతుండటం దేశ ఆర్థిక భద్రతకు సవాలుగా నిలుస్తోంది. ఈ డబ్బులు డ్రగ్స్ అక్రమ రవాణా, ఉగ్రవాదం వంటి కార్యకలాపాలకు ఇంధనంగా మారుతుండటం జాతీయ భద్రతకు పెను ముప్పుగా పరిణమిస్తోంది. మరోవైపు ఈ అధిక క్రైమ్రేట్లో చాలా మంది చదువుకున్న యువకులే సైబర్ నేరాల బారిన పడుతున్నారు. ఎంత అవగాహన కల్పించనప్పటికీ ఇంకా సైబర్ నేరాల బారినపడుతూనే ఉన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా రోజు సుమారు 2400 మంది 1930 నంబరును సంప్రదిస్తున్నట్లు ఉన్నతాధికారులు చెబుతున్నారు.. పోలీసు శాఖలో సాంకేతిక పరిజ్ఞానం వినియోగానికి సంబంధించి డీజీపీ సీవీ ఆనంద్ ఇటీవల రాష్ట్రంలోని జిల్లాల ఎస్పీలు, కమిషనర్లు, ఎస్హెచ్ఓలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.రోజుకు సగటున 108 ఆర్థిక నేరాలు నమోదవుతున్నాయని నేషనల్ క్రైం రికార్డ్స్ బ్యూరో (ఎన్సీఆర్బీ) 2024 గణాంకాలు చెబుతున్నాయి.దేశ వ్యాప్తంగా నమోదవుతున్న వాటిలో 18 శాతం తెలంగాణలోనే నమోదవుతున్నట్లు ఈ నివేదికలో తేలింది. మిగిలిన రాష్ట్రాల కంటే తెలంగాణలో అవగాహన కార్యక్రమాలు ఎక్కువగా నిర్వహిస్తున్న కారణంగా పోలీస్ స్టేషన్లలో నమోదవుతున్న కేసులు ఎక్కువగా ఉండటం దీనికి ఓ కారణంగా చెప్పవచ్చని ఎండ్ నౌ ఫౌండేషన్ వ్యవస్థాపకులు అనిల్ రాచమల్ల బీబీసీతో చెప్పారు.ప్రజల్లో ఉన్న 'ఆశ'ను నేరగాళ్లు క్యాష్ చేసుకుంటూ.. ఆర్థిక నేరాలకు పాల్పడుతున్నారని పోలీసులు చెబుతున్నారు.ఇందులో ఇతర రాష్ట్రాల కంటే తెలంగాణలో అత్యధికంగా 39,127 ఆర్థిక నేరాలు రికార్డ్ అయ్యాయి.
తెలంగాణలో అత్యధికంగా హైదరాబాద్, సైబరాబాద్, మల్కాజిగిరి కమిషనరేట్లలోనే ఎక్కువగా ఆర్థిక నేరాలు రిపోర్ట్ అవుతున్నట్లు చెబుతున్నారు పోలీసులు.''మోసపోయిన మొత్తం రూ.2 కోట్లకు పైబడి ఉంటేనే ఆర్థిక నేరాల విభాగం వద్ద రిపోర్ట్ అవుతున్నాయి. సైబరాబాద్‌లో రూ.3 కోట్లకు పైబడిన కేసులు రిపోర్ట్ అవుతుంటాయి. అంతకన్నా తక్కువ మొత్తంలో ఉంటే, అలాంటి నేరాలను స్థానిక పోలీస్ స్టేషన్లకు రిఫర్ చేస్తున్నాం'' అని మనోహర్ చెప్పారు. ప్రజల్లో పెట్టుబడుల నుంచి రాబడిపై అత్యాశ పెరిగిపోయి ఈ తరహా మోసాలకు అవకాశం ఏర్పడుతోందని ఆయన చెప్పారు.హైదరాబాద్ పరిధిలో రూ.75 లక్షలకు మించిన మోసాల్లో ఆర్థిక నేరాల విభాగం కింద కేసులు నమోదు చేస్తున్నట్లు పోలీసులు చెబుతున్నారుఆర్థిక నేరాల్లో ఎక్కువగా ఫోర్జరీ, చీటింగ్, ఫ్రాడ్ కేసులే రిపోర్ట్ అవుతున్నట్లు ఎన్సీఆర్బీ నివేదిక చెబుతోంది.''మా వద్దకు వస్తున్న చాలా కేసుల్లో.. ముందుగా బాధితులు కొంతమొత్తం పెట్టుబడి పెడుతున్నారు. దానిపై ఎంతో కొంత లాభం గడిస్తున్నారు. తర్వాత ఇంకొంత పెట్టుబడి పెడుతున్నారు. దానికీ లాభం వస్తోంది.మోసగాళ్లు అలా వారిని నమ్మించిన తర్వాత ఒకేసారి పెద్దమొత్తంలో పెట్టుబడి పెట్టమని చెబుతున్నారు.
పెట్టిన వెంటనే నిందితులు బోర్డు తిప్పేయడం లేదా డబ్బుతో ఉడాయించడం జరుగుతోంది. అప్పుడు మోసపోయామని బాధితులు గ్రహిస్తున్నారు.పెట్టుబడికి తగ్గట్టుగా కాకుండా ఎక్కువగా లాభాలు ఇస్తున్నారంటేనే అనుమానించి, డబ్బులు పెట్టకపోతే మోసపోకుండా ఉండేందుకు వీలుంటుంది'' అని ఒక పోలీసు అధికారి చెప్పారు.దేశవ్యాప్తంగా నమోదైన ఆర్థిక నేరాల్లో 1,92,382 నేరాలు ఈ మూడు కేటగిరీల్లోనే ఉన్నాయి. తెలంగాణ విషయానికి వస్తే 38,312 నేరాలు ఈ కేటగిరీలోనే నమోదయ్యాయి.ఇందులో రియల్ ఎస్టేట్ మోసాలు ఎక్కువగా రిపోర్ట్ అవుతున్నట్లు పోలీసులు చెబుతున్నారు. ప్రీలాంచ్ ఆఫర్ల పేరుతో ముందుగానే డబ్బులు కట్టించుకుని, తిరిగి సమయానికి ఫ్లాట్లు అప్పగించకపోవడంతో బాధితులు తాము మోసపోయామని గుర్తించి పోలీసులను ఆశ్రయిస్తున్నారు''ఆర్థిక, సైబర్ నేరాల విషయంలో అవగాహన బాగా పెరిగింది. కేసుల నమోదుకు ప్రత్యేక విభాగాలు ఏర్పాటవుతున్నాయి. దానివల్ల ప్రజలు కూడా ముందుకొచ్చి ఫిర్యాదు చేస్తున్నారు'' అని చెప్పారు అనిల్ రాచమల్ల.ఆర్థిక నేరాల్లో ఛార్జి షీట్ రేటు మాత్రం చాలా తక్కువగా ఉంటోంది. 2024లో ఛార్జి షీటు రేటు 39.8 శాతంగా ఉంది. ఇదే సమయంలో దేశ వ్యాప్తంగా ఛార్జి షీటు రేటు 53.3 శాతంగా ఉంది.
''ఈ కేసుల విషయంలో సమగ్ర దర్యాప్తు చేయాల్సి ఉంటుంది. వందల సంఖ్యలో బ్యాంకు ఖాతాలు పరిశీలించాల్సి ఉంటుంది. దర్యాప్తు విషయంలో ఆర్థికంగా అనేక విషయాలను జల్లెడ పట్టాలి. బాధితులు కూడా ఒక్కరు కాకుండా ఒకే కేసులో ఎక్కువ మంది ఉంటారు. దానివల్ల ఛార్జి షీటు విషయంలో ఆలస్యమవుతోంది'' అని ఓ పోలీసు అధికారి అన్నారు.
:ఇళ్లలో పని మనుషులుగా చేరి నేరాలకు పాల్పడుతున్న కేసులు పెరుగుతున్న నేపథ్యంలో ఇలాంటి వారి వివరాలన్నీ సేకరించి భద్రపరచాలని డీజీపీ సీవీ ఆనంద్ పోలీసులను ఆదేశించారు.
సీఐడీ విభాగం బలోపేతం, భవిష్యత్ కార్యాచరణ తదితర అంశాలపై చర్చించారు. వచ్చే అక్టోబరులో మహిళా పోలీసు కాన్ఫరెన్స్, నవంబరులో పోలీస్ రీట్రీట్ నిర్వహించాలని నిర్ణయించారు. శాంతిభద్రతలు, క్షేత్రస్థాయి విధుల్లో మహిళా పోలీసులకు మరిన్ని అవకాశాలు కల్పించాలని డీజీపీ సూచించారు.



## కాజీపేటలో భారీగా గంజాయి పట్టివేత

■ ఇద్దరు నిందితుల అరెస్ట్ ఆటో సీజ్

**జయభేరి, హనుమకొండ :**

హనుమకొండ జిల్లా కాజీపేట పరిధిలో అక్రమంగా గంజాయి రవాణా చేస్తున్న ముఠాను పోలీసులు చాకచక్యంగా పట్టుకున్నారు. అరెస్ట్ చేసిన ఇద్దరు నిందితుల నుంచి సుమారు రూ.70,000 విలువైన గంజాయిని, రవాణాకు ఉపయోగించిన ఆటోను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. కాజీపేట ఉమెన్ సబ్ఇన్స్పెక్టర్ ఎస్. మౌనిక కాజీపేట ఏరియాలో పెట్రోలింగ్ నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో కడిపికొండ బ్రిడ్జి కింద ఇద్దరు వ్యక్తులు అనుమానాస్పదంగా ప్లాస్టిక్ కవర్‌తో కనిపించారు. పోలీసులను చూడగానే వారు పారిపోవడానికి ప్రయత్నించగా, అప్రమత్తమైన సిబ్బంది వారిని వెంబడించి పట్టుకున్నారు. విచారణలో నిందితులను ఈ కింది విధంగా గుర్తించారు. బొల్ల ప్రవీణ్ కుమార్ కడిపికొండ, హనుమకొండ నివాసి వృత్తి డైరీ ఫామ్, మొహమ్మద్ అఫ్జాల్ పాషా కాజీపేట నివాసి వృత్తి ఆటో డ్రైవర్, ఈ కేసులో మరో నిందితుడైన ఎండి సల్మాన్ పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు. మహారాష్ట్ర నుంచి సరఫరా పోలీసుల ప్రాథమిక విచారణలో నిందితులు గతంలో స్టైట్ జాన్ స్కూల్‌లో చదువుకున్నప్పటి నుండి గంజాయికి బానిసలయ్యారని తేలింది. సులభంగా డబ్బు సంపాదించాలనే దురాశతో, మహారాష్ట్రలో తక్కువ ధరకు రూ.10,000 గంజాయిని కొనుగోలు చేసి, ఇక్కడ కాజీపేట ప్రాంతంలో రూ. 70,000కు విక్రయించేందుకు ప్లాన్ చేశారు. ఈ క్రమంలోనే ఆటో నెంబర్ TS03UD4914 లో తరలిస్తుండగా పోలీసులకు చిక్కారు. స్వాధీనం చేసుకున్న సొత్తు.. గంజాయి 1 కేజీ 400 గ్రాములు విలువ సుమారు రూ. 70,000, వాహనం బజాజ్ ఆటో TS03UD4914, రెండు సెల్ ఫోన్లు రెడ్‌మి 13 ప్రో మరియు ఒప్పో A96, చట్టపరమైన చర్యలు కాజీపేట తహసిల్దార్ సమక్షంలో గంజాయిని తూకం వేసి, నిబంధనల ప్రకారం సీజ్ చేశారు.

## గేరు మార్చిన సీఎం చంద్రబాబు

ఇప్పుడు తానే స్వయంగా ప్రజల వద్దకు వెళ్లేలా కార్యాచరణ సిద్ధం చేసారు. జూలై 1 నుంచి 5వ తేదీ వరకూ వరుస కార్యక్రమాలకు ముఖ్యమంత్రి చంద్రబాబు సిద్ధం అయ్యారు. నెల్లూరు, తిరుపతి, కడప, చిత్తూరు జిల్లాలలో ముఖ్యమంత్రి పర్యటనలు ఉన్నాయి. ఈ జిల్లాల పర్యటనల వేళ చంద్రబాబు ఆ జిల్లాల్లోనే బస చేయనున్నారు. జూలై ఒకటవ తేదీన పేదల సేవలో కార్యక్రమంలో భాగంగా పింఛన్ల పంపిణీ కార్యక్రమం కోసం నెల్లూరు జిల్లా చిల్లకూరు మండలంలో బాబు పర్యటించనున్నారు. ఇక అదే రోజు తిరుపతి జిల్లా సత్యవేడు నియోజకవర్గంలోని శ్రీసిటీలో ద్విచక్ర వాహనాల సంస్థ హీరో మోటో కార్ప్ గ్లోబల్ పార్ట్స్ సెంటర్ ను ఏర్పాటు చేస్తోంది. ఇక్కడ దాదాపు 750 కోట్ల రూపాయల పెట్టుబడులతో హీరో సంస్థ ఈ పార్ట్స్ సెంటర్ ను ఏర్పాటు చేస్తోంది. దీనికి శంకుస్థాపన చేయనున్నారు. ఇక రాత్రికి చంద్రబాబు అక్కడే బస చేస్తారని అధికారులు చెబుతున్నారు. వరుస జిల్లాల పర్యటనలతో కాగా, జూలై 2వ తేదీన తిరుపతి జిల్లా రైల్వే కోడూరులో వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్ గార్ ఆజీవికా మిషన్ ప్రారంభ కార్యక్రమంలో పాల్గొంటారు. అదే రోజు సాయంత్రం తిరుపతి పట్టణంలో ప్రైవేటు హోటల్ లో జరిగే కెపాసిటీ బిల్డింగ్ వర్క్ షాప్ నకు హాజరవుతారు. ఈ వర్క్ షాప్ నకు నీతి ఆయోగ్ సభ్యులతో పాటు, పీఎం ఎకనమిక్ అడ్వైజరీ కౌన్సిల్ సభ్యులు హాజరవుతారు. రెండో తేదీ రాత్రి తిరుపతి లోనే చంద్రబాబు బస చేస్తారు. మూడవ తేదీన కడప జిల్లా జమ్మలమడుగు నియోజకవర్గం సున్నపురాళ్లపల్లెలో రాయలసీమ స్టీల్ ప్లాంట్ పనులను ప్రారంభించనున్నారు. అనంతరం మూడు రోజుల పర్యటనలో భాగంగా చంద్రబాబు కుప్పం వెళతారు. 3 తేదీ నుంచి 5 వతేదీ వరకు కుప్పంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేస్తారు. ఇలా జిల్లా పర్యటనలు చేస్తూ అక్కడే బస చేస్తూ బాబు పూర్తి బిజీ కానున్నారు. తిరిగి ఆయన 5వ తేదీన అమరావతికి తిరిగి చేరుకుంటారని అధికారులు వెల్లడించారు.

## వ్యూహం మార్చిన గులాబీ బాస్

రెండున్నారేళ్ల పాలన పూర్తయిన తరువాత రేవంత్ తన రూటు మార్చారు. వచ్చే ఎన్నికల కోసం మిగిలిన కాలాన్ని సద్వినియోగం చేసుకోవాలని డిసైడ్ అయ్యారు. ఇదే సమయంలో బీఆర్ఎస్ సైతం కొత్త వ్యూహాలు సిద్ధం చేస్తోంది. త్వరలో కేసీఆర్ బస్సు యాత్రకు సిద్ధం అవుతున్నారు. ఈ సమయంలో కేటీఆర్ తీసుకున్న నిర్ణయాలు ఆసక్తి కరంగా మారుతున్నాయి. సీఎం రేవంత్.. కేటీఆర్ ఇప్పుడు ఇద్దరూ గ్రేటర్ ఎన్నికలే లక్ష్యంగా రంగంలోకి దిగారు. SIR పైనా ఫోకస్ చేసారు. పార్టీ నేతలకు దిశా నిర్దేశం చేస్తున్నారు. జూబ్లీహిల్స్ బై పోల్ తరువాత గ్రేటర్ పైన బీఆర్ఎస్ ఎలాగైనా పాగా వేయాలనే పట్టుదలతో ఉంది. అటు 2023 ఎన్నికల్లో ఒక్క సీటు పార్టీకి రాకున్నా.. బైపోల్స్ లో రెండు స్థానాలు గెలిచిన కాంగ్రెస్ గ్రేటర్ పరిధిలోని మూడు కార్పోరేషన్లు గెలుచుకోవాలని ప్రయత్నిస్తోంది. గ్రేటర్ కేంద్రంగా కేటీఆర్ కొత్త వ్యూహాలతో దూసుకుపోతున్నారు. గ్రేటర్ పరిధిలో విస్తృతంగా పర్యటిస్తూ, నియోజకవర్గాల వారీగా సమీక్షలు నిర్వహిస్తూ కేడర్‌లో కొత్త జోష్ నింపుతున్నారు. గ్రేటర్ పరిధిలోనే ఏకంగా 24 అసెంబ్లీ నియోజకవర్గాలు విస్తరించి ఉన్నాయి. దీనికి ఆనుకుని ఉన్న శివారు నియోజకవర్గాలను కూడా కలుపుకుంటే ఈ సంఖ్య దాదాపు 35 కి చేరుకుంటుంది. రాష్ట్రంలో అధికారం దక్కాలంటే ఈ ప్రాంతం.. ఈ సీట్లు చాలా కీలకం. దీంతో.. అటు సీఎం రేవంత్ ఇటు కేటీఆర్ గ్రేటర్ లో పాగా వేయాలని భావిస్తున్నారు.

**గ్రేటర్ లో పాగా కోసం హోరా హోరీ**

2023 అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ గాలి వీచినా, హైదరాబాద్‌తో పాటు శివారు ప్రాంతాల్లో మాత్రం బీఆర్ఎస్ తిరుగులేని ఆధిక్యాన్ని ప్రదర్శించింది. అదే ఊపును రాబోయే కార్పొరేషన్ ఎన్నికల్లోనూ కొనసాగించి, ఇక్కడ అధికార కాంగ్రెస్ పార్టీని గనుక మట్టికరిపించగలి తే.. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో విజయం నల్లేరుపై నడకే అని బీఆర్ఎస్ గట్టిగా భావిస్తోంది. ఇక్కడ సాధించే విజయం ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వ పతనానికి గట్టి పునాది వేయవచ్చనేది కేటీఆర్ మాస్టర్ ప్లాన్‌గా కనిపిస్తోంది. ఇటు రేవంత్ సైతం గ్రేటర్ కేంద్రంగానే కీలక నిర్ణయాలు తీసుకుంటున్నారు. అటు కేటీఆర్ హైదరాబాద్‌లోని దాదాపు అన్ని నియోజకవర్గాలపై ప్రత్యేక ఫోకస్ పెట్టారు. కేవలం పార్టీ కార్యాలయాలకే పరిమితం కాకుండా, నేరుగా నియోజకవర్గాల వారీగా పర్యటిస్తూ స్థానిక లీడర్లతో ముఖాముఖి సమావేశాలు నిర్వహిస్తున్నారు. పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేస్తూ.. ఎన్నికల సమరానికి క్యాడర్‌ను సమాయత్తం చేస్తున్నారు. దీంతో.. ఇప్పుడు గ్రేటర్ లో నువ్వా నేనా అన్నట్లు గా ఎన్నికల షెడ్యూల్ రాకముందే రాజకీయ పరిస్థితి నెలకొని ఉంది.

## జంట జలాశయాల గేట్ల ఎత్తివేత

సరఫరా చేస్తున్నారు. ఇలాంటిక్లిష్టపరిస్థితుల్లో, జలాశయంపూర్తిగా నిండకుండానే నీటిని కిందకు వదిలేయడంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. "హైదరాబాద్ ప్రజల దాహార్తి తీర్చడం మానేసి, ఫామ్,హౌస్లనుకాపాడేందుకు నీటినివదిలేస్తారా?" అని స్థానికులు అధికారులను నిలదీస్తున్నారు.

**ఫామ్ హౌస్లను కాపాడేందుకేనా?**

ఓఎస్ఆర్ జలాశయం సమీపంలో ఉన్న పలువురు ప్రముఖుల ఫామ్ హౌస్లలోకి నీరుచేరకుండాచూసేందుకే అధికారులు ఈ ముందస్తు చర్యలకు పాల్పడ్డారనిస్థానికులు ఆరోపిస్తున్నారు. సామాన్య ప్రజల తాగునీటి అవసరాల కంటే కొందరి వ్యక్తిగత ప్రయోజనాలకే అధికారులు, పాలకులు పెద్దపీట వేస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. మూసిలోకి నీటి విడుదలముందుగా ప్రకటించినట్లుగానే, జలమండలిఅధికారులు స్థానిక ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్, వివిధ రాజకీయ పార్టీల నాయకుల సమక్షంలో ఓఎస్ఆర్ గేట్లను ఎత్తారు. శయానికి చెందిన 8వ నంబర్ 1గేటును ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ చేతుల మీదుగా పైకి లేపి, వెయ్యి క్యూసెక్కుల నీటిని మూసి నదిలోకి విడుదల చేశారు. జంట జలాశయాలు నింపాల్సిన నీటిని ఇలా నదిలోకి వదిలేయడంపై ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

**ప్రజల డిమాండ్ ఇదే.. పూర్తిగా నిండే వరకు ఆగాలి**

జంట జలాశయాలు పూర్తిగా నిండితేనే రాబోయే వేసవిలో హైదరాబాద్కు నీటి ఇబ్బందులుఉండవని, అంతవరకు గేట్లు ఎత్తకూడదని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. అసలు ఎవరి ప్రయోజనాల కోసం, ఏ ప్రణాళికతో ఈ నీటిని వదిలేశారో వాటర్ బోర్డ్ అధికారులు స్పష్టమైన వివరణ ఇవ్వాలని కోరుతున్నారు.

# కబ్జాలతో కష్టాలు
# వరద నీటి ప్రవాహానికి ఆటంకాలు

- హైడ్రా ప్రజావాణికి 54 ఫిర్యాదులు

**జయభేరి, హైదరాబాద్ :**



కబ్జాలతో అనేక సమస్యలు తలెత్తుతున్నాయని పలువురు హైడ్రా ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. పార్కు స్థలాన్ని కబ్జా చేసి కాలనీవాసులు సేదదేరేందుకు అవకాశం లేకుండా చేస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. పక్కనే వరద కాలువ ఉన్నా.. కారు పార్కింగ్ పేరిట కబ్జాలు చేసి కాలనీ వరదకు కారణమౌతున్నారని మరో ఫిర్యాదు. ఉన్న దారిలో 10 అడుగుల మేర కాలనీ రహదారులను కబ్జా చేసి రాకపోకలకు ఇబ్బందులు పెడుతున్నారని.. ఇలా సోమవారం హైడ్రా ప్రజావాణికి ఫిర్యాదులు వెల్లువెత్తాయి. సికింద్రాబాద్ కంటోన్మెంట్లోని మహేంద్రహిల్స్ వార్డు నంబరు 5లో ఉన్న వరద కాలువకు కాలనీ దారులలోంచి వెళ్లాల్సిన వర్షపు నీరు వెళ్లకుండా అక్కడి వారు ఆటంకాలు సృష్టిస్తున్నారని స్థానికులు ఫిర్యాదు చేశారు. దీంతో మహేంద్రహిల్స్‌లో రహదారులు చెరువుల్లా మారుతున్నాయని పేర్కొన్నారు. మేడ్చల్ మల్కాజిగిరి మండలం, విలేజ్‌లో చెక్‌పోస్టు ప్రాంతంలో సాయి శ్రీ నిలయ రెసిడెంట్స్ కాలనీ వరద, మురుగు నీటి కాలువల నుంచి బయట ఉన్న ప్రధాన కాలువకు అనుసంధానం చేయడానికి అభ్యంతరాలు చెప్పడంతో నానా అవస్థలు పడుతున్నామని అక్కడి నివాసితులు ఫిర్యాదు చేశారు. మేడ్చల్ చెరువుకు ఆనుకుని ఉన్న కాలువకు కాలనీ వరదనీటి కాలువలు అనుసంధానం చేసేలా చూడాలని కోరారు. అలాగే ఇదే కాలనీలోని పార్కు స్థలం 400ల గజాల వరకూ కబ్జా అయ్యిందని.. వెంటనే ఆక్రమణలు తొలగించి పార్కును కాపాడాలని అక్కడి వారు హైడ్రాకు వినతిపత్రం అందజేశారు. ఇలా సోమవారం హైడ్రా ప్రజావాణికి మొత్తం 54 ఫిర్యాదులందగా.. వీటిని హైడ్రా కమిషనర్ శ్రీ ఏవీ రంగనాథ్ గారు పరిశీలించి పరిష్కార బాధ్యతలను సంబంధిత అధికారులకు అప్పగించారు.

**ఫిర్యాదులు ఇలా..**

రాజేంద్రనగర్, ఉప్పరపల్లి కాలనీలో మధ్యగా వెళ్లే నాలాపై అక్రమ నిర్మాణాలు కొనసాగుతున్నాయని కాలనీవాసులు ప్రజావాణిలో వినతిపత్రం సమర్పించారు. నాలా ప్రవాహానికి ఆటంకం కలగకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.
జవహర్‌నగర్ కాప్రా మండలాల మధ్య ప్రభుత్వ భూమి పక్కన ఉన్న లేఔట్‌కు ఆనుకుని కొందరు ప్రైవేట్ వ్యక్తులు ప్రభుత్వ స్థలాన్ని కబ్జా చేసి ప్లాట్లుగా విక్రయించేందుకు ప్రయత్నిస్తున్నారని స్థానికులు ఫిర్యాదు చేశారు. ప్రభుత్వ భూమిని రక్షించాలని హైడ్రాను కోరారు.
రాజేంద్రనగర్ కాళీమందిర్ ప్రాంతంలో శిథిలావస్థకు చేరిన పాత నిర్మాణాన్ని తొలగించాలని కాలనీవాసులు విజ్ఞప్తి చేశారు. ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున ముందస్తు చర్యలు తీసుకోవాలని హైడ్రాకు విన్నవించారు.
మల్కాజిగిరి సర్వే నంబర్ 258లో రోడ్డు ఆక్రమణకు గురవుతోందని ఓ వృద్ధురాలు ఫిర్యాదు చేశారు. 2017లో స్థానిక ఎమ్మార్వో ఆ స్థలాన్ని రోడ్డుగా గుర్తించి రక్షణ చర్యలు చేపట్టినా, ఇటీవల మళ్లీ రక్షణ గోడ తొలగించి నిర్మాణాలు ప్రారంభించారని పేర్కొన్నారు.
సూరారం ప్రాంతంలో ప్రభుత్వ భూమిని ఆక్రమించేందుకు మట్టి నింపుతున్నారని రాక్స్ హైట్ వెల్ఫేర్ అసోసియేషన్ ఫిర్యాదు చేసింది. చింతల చెరువుకు ఆనుకుని ఉన్న ప్రభుత్వ భూమిని కాపాడాలని కోరింది.
ఉప్పల్ సర్కిల్ పరిధిలోని సర్వే నంబర్లు 244, 245లో ప్రభుత్వ భూమిలో అక్రమ నిర్మాణాలతో పాటు చెల్లింపు పార్కింగ్ నిర్వహిస్తున్నారని స్థానికులు ఫిర్యాదు చేశారు. ఆక్రమణలను తొలగించి ప్రభుత్వ భూమిని పరిరక్షించాలని హైడ్రాను కోరారు.



# విద్యామండలి కార్యాలయం ముందు ధర్నా

**జయభేరి, హైదరాబాద్ :**

ఇంజనీరింగ్ "బి కేటగిరి" సీట్లను కౌన్సిలింగ్ ద్వారా భర్తీ చేయాలనీ.. ఏఐఎస్ఎఫ్(AISF) రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో హైదరాబాద్, మాసబ్ ట్యాంక్ ఉన్నత విద్యామండలి కార్యాలయం ముందు ధర్నా..! ప్రైవేట్ ఇంజనీరింగ్ కళాశాలల్లో ఫీజుల దోపిడి అరికట్టాలి. "బి కేటగిరి" సీట్లను కౌన్సిలింగ్ ద్వారా భర్తీ చేయాలి. యాజమాన్య కోట సీట్లను లక్షల రూపాయలకు అమ్ముకుంటున్న కళాశాలలను బ్లాక్ లిస్ట్ లో పెట్టాలి. విద్యా ప్రమాణాలు పాటించని ప్రైవేటు ఇంజనీరింగ్ కళాశాలలను సీజ్ చేయాలి. అనంతరం పోలీసులు ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పుట్ట లక్ష్మణ్ ని అరెస్ట్ చేసి ఆసిఫ్ నగర్ పోలీస్ స్టేషన్ కి తరలించడం జరిగింది.







# ఒకేసారి 12 మంది IPSల బదిలీ



- సీఐడీ, ఇంటెలిజెన్స్‌లో కీలక పోస్టింగ్‌లు

**జయభేరి, హైదరాబాద్ :**

తెలంగాణలో భారీగా ఐపీఎస్ అధికారుల ట్రాన్స్‌ఫర్లు అయ్యాయి. రాష్ట్ర పోలీస్ శాఖలో ఒకేసారి 12 మంది ఐపీఎస్‌లను బదిలీ చేశారు. ఈ క్రమంలోనే వరంగల్ కొత్త సీపీగా ఎన్ శ్వేతను నియమించారు. ఈ క్రమంలోనే సీఐడీ, ఇంటెలిజెన్స్ విభాగాల్లో కీలక అధికారులకు పోస్టింగ్‌లు ఇచ్చారు. మరోవైపు.. జోనల్ డీఐజీలకు అదనపు బాధ్యతలు కల్పించారు. ఇక ఒకేసారి 36 మంది డీఎస్పీలను బదిలీ చేస్తూ.. రాష్ట్ర ప్రభుత్వం ఇవాళే నిర్ణయం తీసుకోవడం గమనార్హం. రాష్ట్రంలో సోమవారం రోజున భారీగా పోలీసుల ట్రాన్స్‌ఫర్లు జరిగాయి. ఇప్పటికే ఒకేసారి 36 మంది డీఎస్పీలకు పోస్టింగ్‌లు, బదిలీలు జరగ్గా.. తాజాగా ఐపీఎస్ అధికారులకు కూడా స్థానచలనం కల్పిస్తూ.. రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఏకంగా 12 మంది ఐపీఎస్ అధికారులను బదిలీ చేస్తూ.. ఉత్తర్వులు వెలువరించారు. ఈ క్రమంలోనే జోనల్ డీఐజీలకు అదనపు బాధ్యతలు కట్టబెట్టారు. మరోవైపు.. సీఐడీ, ఇంటెలిజెన్స్ విభాగాల్లో కీలక పోస్టింగ్‌లను రేవంత్ రెడ్డి సర్కార్ ఇచ్చింది. రాష్ట్రవ్యాప్తంగా లా అండ్ ఆర్డర్ పరిరక్షణ, పరిపాలనా సౌలభ్యం కోసం పలువురు కీలక ఐపీఎస్ అధికారులకు స్థానచలనం కల్పించడంతో పాటు.. ఇంకొందరు ఐపీఎస్ అధికారులకు అదనపు బాధ్యతలు అప్పగించింది.
ప్రస్తుతం హైదరాబాద్ సిటీ నార్త్ రేంజ్ జాయింట్ కమిషనర్‌గా పనిచేస్తున్న ఎన్. శ్వేతను.. వరంగల్ పోలీస్ కమిషనర్‌గా బదిలీ చేశారు. దీంతో పాటు ఆమెకు మల్టీజోన్ పరిధిలోని డీఐజీ (జోన్4, భద్రాద్రి) పూర్తి అదనపు బాధ్యతలను అప్పగించారు. ఇక ఇప్పటివరకు వరంగల్ సీపీగా ఉన్న సన్‌ప్రీత్ సింగ్‌ను సైబరాబాద్ ట్రాఫిక్ జాయింట్ కమిషనర్‌గా నియమించారు. అదనంగా ఆయనకు డీఐజీ (జోన్3, రాజన్న) బాధ్యతలను కూడా కల్పించారు. అదే సమయంలో హైదరాబాద్ స్పెషల్ బ్రాంచ్ జాయింట్ కమిషనర్ ఎస్.ఎం. విజయ్ కుమార్‌కు హైదరాబాద్ నార్త్ రేంజ్ (లా అండ్ ఆర్డర్) జాయింట్ కమిషనర్‌గా అదనపు బాధ్యతలు ఇచ్చారు.
రామగుండం పోలీస్ కమిషనర్‌గా ఉన్న అంబర్ కిశోర్ ఝాకు అదనంగా డీఐజీ (జోన్ 1, కాళేశ్వరం) బాధ్యతలను రేవంత్ రెడ్డి ప్రభుత్వం అప్పగించింది. హైదరాబాద్ సిటీ ట్రాఫిక్ జాయింట్ కమిషనర్ డి. జోయెల్ డేవిస్ డీఐజీ (జోన్5, యాదాద్రి)గా.. ఇంటెలిజెన్స్ సీఐ సెల్ డీఐజీ ఆర్. భాస్కరన్ డీఐజీ (జోన్2, బాసర)గా అదనపు బాధ్యతలు నిర్వర్తించనున్నారు.

# భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా ప్రాజెక్టుల రూపకల్పన చేపట్టాలి

- జలమండలి ఎండీ అశోక్ రెడ్డి
- గోదావరి ఫేజ్-2 & 3, నియోపోలీస్ ప్రాజెక్టు పనుల పరిశీలన

**జయభేరి, హైదరాబాద్ :**



జల మండలి పరిధి క్యూర్(CURE) వరకు విస్తరిస్తున్న భవిష్యత్ తాగునీటి అవసరాలను దృష్ట్యా చేపడుతున్న ప్రాజెక్టులను సమగ్ర దృష్టితో ప్రణాళికాబద్ధంగా నిర్మాణం చేపట్టాలని జలమండలి ఎండీ అశోక్ రెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం గోదావరి ఫేజ్ 2 & 3 ప్రాజెక్టులు, నియోపోలీస్ సమగ్ర మంచినీటి సరఫరా ప్రాజెక్టు పనులను ఆయన పరిశీలించారు. ముందుగా ఖానాపూర్‌లో నిర్మాణంలో ఉన్న గోదావరి ఫేజ్ 2 & 3 వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్ (డబ్ల్యూటీపీ) పనుల పురోగతిని సమీక్షించి, నిర్ణీత గడువులోగా పనులు పూర్తి చేయాలని సూచించారు. అనంతరం నియోపోలీస్ సమగ్ర మంచినీటి సరఫరా కోసం ప్రతిపాదించిన బ్యాలెన్సింగ్ రిజర్వాయర్, పంపింగ్ స్టేషన్, డబ్ల్యూటీపీ నిర్మాణ పనులను ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని నీటి సరఫరా మౌలిక వసతులకు తగిన స్థలం కేటాయించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. నియోపోలీస్ ప్రాంతంలో నిర్మిస్తున్న రెండు 2.5 మిలియన్ లీటర్ల సామర్థ్యం గల రెండు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ల ద్వారా గ్రావిటీ పద్ధతిలో ఏయే ప్రాంతాలకు నీటి సరఫరా చేయవచ్చో సమీక్షించారు. భూమి విలువ అధికంగా ఉన్న నేపథ్యంలో, భవిష్యత్ విస్తరణను దృష్టిలో ఉంచుకుని రిజర్వాయర్లను బహుళ అంతస్తుల నిర్మాణ నమూనాలో రూపొందించే అవకాశాలను సాంకేతికంగా పరిశీలించాలని ఆదేశించారు. ప్రస్తుతం అవసరమైన నిర్మాణ ప్రొవిజన్ మాత్రమే కల్పించి, భవిష్యత్ విస్తరణను ప్రత్యేక టెండర్ల ద్వారా చేపట్టే విధానంపై సాధ్యాసాధ్యాలను అధ్యయనం చేయాలని సూచించారు. అలాగే ప్రధాన పైప్‌లైన్‌ల అనుసంధానం, గ్రావిటీ ఆధారిత నీటి ప్రవాహం, రోడ్డు పనులకు అంతరాయం కలగకుండా ముందస్తు పైప్‌లైన్ ప్రొవిజన్లు, కనీసం ఒక రోజు అవసరానికి సరిపడే రన్నింగ్ స్టోరేజ్ ఏర్పాటు వంటి అంశాలపై సమగ్ర సాంకేతిక అధ్యయనం నిర్వహించాలని ఆదేశించారు.
తాగునీటి సరఫరాలో అవాంతరాల పరిస్థితుల్లో కూడా నగర తాగునీటి సరఫరా నిరంతరాయంగా కొనసాగేందుకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు ఉండేలా ప్రణాళిక రూపొందించాలని సూచించారు.
ఈ అంశాలపై కన్సల్టింగ్ ద్వారా సాంకేతిక సాధ్యాసాధ్యాల అధ్యయనం నిర్వహించి, భవిష్యత్ విస్తరణ, అదనపు నిల్వ సామర్థ్యం, వ్యయ ప్రయోజనాలపై సమగ్ర నివేదిక సమర్పించాలని ఆదేశించారు.
ఇప్పటికే ఉన్న రింగ్ మెయిన్ నెట్‌వర్క్‌ను సమర్థవంతంగా వినియోగించి నీటి కొరత ఉన్న ప్రాంతాలకు ప్రత్యామ్నాయంగా తాగునీరు సరఫరా చేసే అవకాశాలను కూడా పరిశీలించాలని సూచించారు.
అంతకుముందు హెచ్ఎండీఏ అధికారులతో కలిసి ఖానాపూర్ సమీపంలో ప్రతిపాదిత రహదారి నిర్మాణానికి అనుగుణంగా ప్రస్తుతం ఉన్న 1200 ఎంఎం డయా తాగునీటి పైప్‌లైన్ షిఫ్టింగ్ పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జలమండలి ప్రాజెక్టు డైరెక్టర్ సుదర్శన్, సీజీఎం రాజశేఖర్, జనరల్ మేనేజర్లు, హెచ్ఎండీఏ ఉన్నతాధికారులు, నిర్మాణ సంస్థల ప్రతినిధులు, సైట్ ఇంజనీర్లు పాల్గొన్నారు.




# అర్హులందరికీ ఓటు హక్కు ఉండాలి


- పీర్జాదిగూడలో ఎస్ఐఆర్ పై సమన్వయ సమావేశం
- ముఖ్య అతిథిగా పాల్గొన్న డిసిసి అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్

**జయభేరి, మేడిపల్లి :**

మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ బోడుప్పల్ సర్కిల్ పరిధిలోని పీర్జాదిగూడ, మేడిపల్లి డివిజన్ల పరిధిలోని బిఎల్ఎ లకు ప్రత్యేక సంక్షిప్త సవరణ (SIR) ప్రక్రియపై సమన్వయ సమ్మేళనం స్థానిక బండి కన్వెన్షన్ హాల్లో జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా డిసిసి అధ్యక్షులు, నియోజకవర్గ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్, డీసీసీ ఉపాధ్యక్షులు మహేష్ గౌడ్, ప్రధాన కార్యదర్శి జలెందర్ రెడ్డి, లీగల్ సెల్ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, మాజీ గ్రంధాలయ చైర్మన్ దర్గా దయాకర్ రెడ్డి పాల్గొని ఎస్ఐఆర్ యొక్క ప్రాముఖ్యతను వివరిస్తూ, నిజమైన అర్హుల అందరికీ ఓటు హక్కు ఉండేలా చర్యలు తీసుకోవాలని, ఉన్న ఓట్లు కోల్పోకుండా జాగ్రత్త పడాలని, 18 సంవత్సరాల నిండిన యువత యువకులకు ఓటు హక్కును నమోదు చేయించాలని, ఈ ప్రక్రియ విజయవంతం కావడానికి బిఎల్ఎ లు క్షేత్రస్థాయిలో ప్రజలలో అవగాహన కల్పిస్తూ ఎస్ఐఆర్ ప్రక్రియను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పీర్జాదిగూడ, మేడిపల్లి డివిజన్ల నాయకులు,మాజీ కార్పొరేటర్లు,కంటెస్టెడ్ కార్పొరేటర్లు, ఆలయ చైర్మన్‌లు, డైరెక్టర్లు, డివిజన్ ఇంచార్జ్‌లు, బీసీ సెల్, ఎస్సీ సెల్, ఎస్టీ సెల్, ఓబీసీ సెల్, మైనార్టీ సెల్, యూత్ కాంగ్రెస్, సేవాదళ్, ఎన్ఎస్‌యూఐ, మహిళా విభాగం నాయకులు, యువకులు, మహిళలు,కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బోడుప్పల్–చెంగిచెర్ల రహదారి విస్తరణ పనులు వేగవంతం చేయాలి

- కొత్త వాటర్ లైన్లు, వాటర్ జంక్షన్లు ఏర్పాటు చేయాలి
- జోనల్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేసిన మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్





**జయభేరి, మేడిపల్లి :**

బోడుప్పల్ మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ జోనల్ కమిషనర్‌ను కలిసి బోడుప్పల్ -చెంగిచెర్ల ప్రాంత అభివృద్ధికి సంబంధించిన పలు కీలక అంశాలపై వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బోడుప్పల్ -చెంగిచెర్ల రహదారి విస్తరణ పనులను వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేయాలని, అలాగే తాగునీటి సరఫరా ప్రెషర్‌ను పెంచడంతో పాటు కొత్త వాటర్ లైన్లు, కొత్త వాటర్ జంక్షన్ల ఏర్పాటుకు తక్షణ చర్యలు చేపట్టాలని కోరారు. ప్రజలకు మెరుగైన రహదారులు, నిరంతర తాగునీటి సరఫరా, భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా బలోపేతమైన నీటి పంపిణీ వ్యవస్థ అందేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొత్త కిషోర్ గౌడ్, మాజీ కార్పొరేటర్లు కొత్త చందర్ గౌడ్, బొమ్మకు కళ్యాణ్ కుమార్, కుంభం కిరణ్ కుమార్ రెడ్డి, బింగి జంగయ్య యాదవ్, చీరాల నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# బోడుప్పల్–చెంగిచెర్లలో తాగునీటి సరఫరా ప్రెషర్ పెంచాలి

- జలమండలి ఈడీ పంకజాకి వినతిపత్రం అందజేసిన మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్



**జయభేరి, మేడిపల్లి :**

మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బోడుప్పల్, చెంగిచెర్ల డివిజన్లలో తాగునీటి సరఫరా తక్కువ ప్రెషర్‌తో జరుగుతుండటంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ తెలిపారు. ఈ సమస్యను వెంటనే పరిష్కరించి, తగిన ప్రెషర్‌తో నిరంతర తాగునీటి సరఫరా జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ సోమవారం జలమండలి ఈడీ శ్రీమతి పంకజా గారిని కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొత్త కిషోర్ గౌడ్, మాజీ కార్పొరేటర్లు కొత్త చందర్ గౌడ్, బొమ్మకు కళ్యాణ్ కుమార్, కుంభం కిరణ్ కుమార్ రెడ్డి, బింగి జంగయ్య యాదవ్, చీరాల నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వోగ్ ఫ్యాషన్ వీక్–2026

- ఫ్యాషన్ ప్రపంచానికి హైదరాబాద్ వేదిక

**జయభేరి, హైదరాబాద్ :**

ఫ్యాషన్ రంగంలో ప్రతిభను ప్రోత్సహిస్తూ, కొత్త మోడల్స్, డిజైనర్లు, ఫ్యాషన్ ప్రేమికులకు విశిష్ట వేదిక వోగ్ ఫ్యాషన్ వీక్ 2026 ప్రతిష్ఠాత్మక ఫ్యాషన్ వేడుక నగరంలో హోటల్ కత్రియలో ఘనంగా జరిగింది. యువతలో దాగి ఉన్న ప్రతిభను వెలికితీయడంతో పాటు ఫ్యాషన్ రంగంలో కెరీర్‌ను నిర్మించుకోవాలనుకునే వారికి ఇది అరుదైన అవకాశమని నిర్వాహకులు పేర్కొన్నారు. వివిధ రంగాల్లో పనిచేస్తూ ఫ్యాషన్ పై మక్కువతో ఉన్నవారికి ఇది ఒక్క చక్కని అవకాశం అని ప్రముఖ షోస్టైట్, మోడల్, సుధ జైన్ అన్నారు. హైదరాబాద్‌ను ఫ్యాషన్ రంగంలో ప్రపంచ స్థాయిలో మరింత గుర్తింపు తీసుకొచ్చే విధంగా ఇ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వి 2 వి ఈవెంట్స్ ఫౌండర్ వోగ్ ఫ్యాషన్ వీక్ నిర్వాహకురాలు వందన దాసరి తెలిపారు. ఇ సందర్భంగా వోగ్ ఫ్యాషన్ వీక్ మ్యాగజైన్ ఆవిష్కరించారు.

# ఆటో బహూకరించిన రామన్నగారి రాఘవేందర్ గౌడ్




**జయభేరి, మేడ్చల్ :**

మేడ్చల్ పట్టణంలో పేద ప్రజలకు అండగా నిలుస్తూ నిత్యం సేవా కార్యక్రమాల్లో ముందుండే మేడ్చల్ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు రామన్నగారి రాఘవేందర్ గౌడ్ మరోసారి తన ఉదారతను చాటుకున్నారు. ఆర్.ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిత్యం పేదలు, నిరుపేదలకు వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజల మన్ననలు పొందుతున్నారు. గత ఎండాకాలంలో మేడ్చల్ పట్టణంలో నెలకొన్న తాగునీటి సమస్యను గుర్తించిన రాఘవేందర్ గౌడ్, ఆర్.ఆర్ ఫౌండేషన్ ద్వారా పట్టణ ప్రజలకు ఉచితంగా తాగునీటి సరఫరా చేసి తన సేవా దృక్పథాన్ని చాటుకున్నారు.

తాజాగా సోమవారం మేడ్చల్ పట్టణానికి చెందిన ఆటో డ్రైవర్ ఎర్రోళ్ల విజయ్ జీవనోపాధి కోసం ఎదుర్కొంటున్న ఇబ్బందులను తెలుసుకున్న రాఘవేందర్ గౌడ్, సుమారు రూ.90 వేల వ్యయంతో ఆటోను కొనుగోలు చేసి ఆయనకు అందజేశారు. ఈ సహాయం ద్వారా విజయ్ కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించినట్లు స్థానికులు అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా ఆటో డ్రైవర్ విజయ్ మాట్లాడుతూ ఆపద సమయంలో తనకు బ్రతుకుదెరువు కోసం సహాయం అందించిన రాఘవేందర్ గౌడ్‌కు జీవితాంతం రుణపడి ఉంటానని తెలిపారు. తనకు బహుమానంగా అందించిన ఈ ఆటో ద్వారా జీవనోపాధిని కొనసాగిస్తానని పేర్కొన్నారు. అలాగే తన ఆటోలో ప్రయాణించే వికలాంగులకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తానని విజయ్ ప్రకటించారు. ఈ సేవా కార్యక్రమంపై స్థానికులు రాఘవేందర్ గౌడ్‌ను అభినందిస్తున్నారు.



# సర్ ప్రక్రియ సమర్థవంతంగా కొనసాగుతోంది

- సాయిపేట శ్రీనివాస్

**జయభేరి, మేడ్చల్ :**

మేడ్చల్ సర్కిల్ గుండ్లపోచంపల్లి 299వ డివిజన్ పరిధిలోని అంబేద్కర్ జగ్జీవన్‌రామ్ కాలనీలో నిర్వహిస్తున్న ఎస్ఐఆర్ (SIR) ప్రక్రియ సమర్థవంతంగా కొనసాగుతోందని 299వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సాయిపేట శ్రీనివాస్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన బీఎల్ఓలతో కలిసి ఇంటింటికి తిరుగుతూ ఓటర్లకు ఎన్యుమరేషన్ ఫారాలను అందజేశారు. ఓటర్లు తప్పనిసరిగా ఫారాలను పూర్తిగా నింపి సంబంధిత బీఎల్ఓలకు అందించాలని సూచించారు. అలాగే ఎస్ఐఆర్ ప్రక్రియపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ, ప్రతి అర్హ ఓటరు ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో గుండ్లపోచంపల్లి మాజీ సర్పంచ్ బండారి నరేందర్, 299వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు కుండ భానుచందర్, బుర్కాగాళ్ల శ్రీనివాస్, బీఎల్ఓ కిరణ్, కృష్ణ, కొమ్ము కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# గజాలమ్మ.. దీవించు..

- గజాలమ్మ విగ్రహ ప్రతిష్టాపనలో ఎమ్మెల్యే జీఎంఆర్



**జయభేరి, దేవరకద్ర :**

మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం పరిధిలోని కౌకుంట్ల మండలం అప్పంపల్లిలో సోమవారం గజాలమ్మ విగ్రహ ప్రతిష్టాప కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ ప్రతిష్టాపన పూజా కార్యక్రమానికి దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి (జిఎంఆర్) హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ కు కార్యక్రమం నిర్వాహకులు ఘనంగా స్వాగతం పలికి సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యే జిఎంఆర్ గజాలమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే సుతారి రవికుమార్ ఆన్ లైన్ సర్వీస్ సెంటర్ దుకాణాన్ని కూడా ఎమ్మెల్యే జిఎంఆర్ ప్రారంభించారు. అంతేకాకుండా మండ్ల దాసమ్మ, వెంకటన్న ఇందిరమ్మ ఇంటిని సందర్శించి దంపతులకు బహుమతి అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# ఘనంగా ఏరువాక సంబరం



**జయభేరి, దేవరకద్ర :**

మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం కౌకుంట్ల మండల కేంద్రంలో సోమవారం సాయంత్రం ఏరువాక పండుగ సంబరాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రతి ఏడాది గ్రామంలో ఏరువాక పండుగను అత్యంత ఘనంగా సాంప్రదాయ రీతిలో అందరు కలిసికట్టుగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. అందులో భాగంగానే ఈ ఏడాది కూడా ఏరువాక సంబుర కార్యక్రమాన్ని కనుల పండువగ నిర్వహించారు. శోభాయ మానంగా అలంకరించిన ఎద్దుల బండ్ల ఊరేగింపు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. విశేష దినోత్సవాన్ని పురస్కరించుకొని ఎద్దులను కూడా రంగులు అద్ది ముస్తాబు చేశారు. దీంతో స్థానిక బస్టాండ్ ప్రాంతం గ్రామస్తులతో కిటకిటలా డింది. ఈ దృశ్యాన్ని చూడడానికి గ్రామస్తులంతా ఒక్కసారిగా తరలిరావడంతో ఆ ప్రాంతం జన సంద్రాన్ని తలపించింది. ఏది ఏమైనా ఏరువాక పండుగ సంబరాన్ని కౌకుంట్ల గ్రామస్తులు ఆనందోత్సాహల మధ్య జరుపుకున్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంలో పేదోడి సొంతింటి కల నెరవేరింది



**జయభేరి, తుర్కపల్లి, జూన్ 29 :**

కాంగ్రెస్ ప్రభుత్వంలో పేదోడి సొంతింటి కల నెరవేరిందని సర్పంచ్ బొత్త రాములు అన్నారు. సోమవారం తుర్కపల్లి మండలం గంధమల్ల గ్రామంలో దేశబోయిన కవితా నాగేష్ ల ఇందిరమ్మ ఇల్లు నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో ఇల్లు లేని ప్రతి ఒక్కరికి ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సహకారంతో ఇండ్లను మంజూరి చేపిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జింకల ఎల్లేష్ యాదవ్, సాప కిష్టయ్య ఉపసర్పంచ్ గుమ్మడి బాలరాజు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఆలేటి శ్రీశైలం, జూపల్లి తిరుపతి, వార్డు సభ్యులు కలకుంట్ల సత్యనారాయణ, కలకుంట్ల బిక్షపతి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ప్రతి అర్హుడూ తన ఓటు హక్కును కాపాడుకోవాలి

- మాజీ జెడ్పిటిసి తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి



**జయభేరి, షాద్ నగర్, జూన్ 29 :**

ప్రత్యేక సమగ్ర సవరణ పేరుతో ఎన్నికల సంఘం చేపడుతున్న ఓటరు జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కేశంపేట మాజీ జెడ్పిటిసి తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి పిలుపునిచ్చారు. ఓటు హక్కు ప్రతి పౌరుని రాజ్యాంగబద్ధమైన హక్కు. ఆ హక్కును ఏ కారణం చేతనైనా దూరం చేసే చర్యలు ప్రజాస్వామ్యానికి ప్రమాదకరమని, అర్హులైన ప్రతి ఓటరు పేరు జాబితాలో ఉండేలా అధికారులు పారదర్శకంగా వ్యవహరించాలని, రాజకీయ పక్షపాతం లేకుండా సవరణ ప్రక్రియ నిర్వహించాలని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా మాజీ జెడ్పిటిసి తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి మాట్లాడుతూ .... ప్రతి గ్రామం, వార్డు, బూత్ స్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించి, వారి పేర్లు ఓటరు జాబితాలో ఉన్నాయో లేదో తప్పనిసరిగా పరిశీలించాలని కోరారు. పేరు లేకపోయినా లేదా వివరాల్లో తప్పులు ఉన్నా వెంటనే సంబంధిత ఎన్నికల అధికారులను సంప్రదించి సరిదిద్దుకోవాలని సూచించారు.

# లాలీ.. లాలీ.. లాలీ..



- చిన్నారిని లాలించిన ఎమ్మెల్యే జిఎంఆర్

**జయభేరి, దేవరకద్ర :**

ఆయన ఒక ఎమ్మెల్యే.. కానీ ఓ చిన్నారిని ఒడిలో ఎత్తుకొని కాసేపు లాలించారు.. ఈ దృశ్యం చూపరులను ఎంతగానో ఆకట్టుకుంది.. మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గ కేంద్రంలో సోమవారం దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి (జిఎంఆర్) పల్స్ పోలియో కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా స్థానిక ప్రభుత్వాసుపత్రి వద్దకు చిన్నారులకు పోలియో చుక్కలు వేసే కార్యక్రమానికి ప్రారంభించడానికి వచ్చిన ఎమ్మెల్యే జిఎంఆర్ అక్కడున్న ఓ చిన్నారిని ఎత్తుకొని అందరి దృష్టిని ఆకర్షించారు. తన చిన్నారిని ఎమ్మెల్యే జిఎంఆర్ ఎత్తుకోవడంతో ఆ చిన్నారి తల్లిదండ్రులు ఆనందం వ్యక్తపరిచారు.

# ఎస్. ఐ. ఆర్ ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

- ఓటర్ లిస్టు సవరణ కార్యక్రమాన్ని పరిశీలించిన మార్కెట్ కమిటీ చైర్మన్ నర్సింహా యాదవ్



**జయభేరి, మేడ్చల్:**

మేడ్చల్ సర్కిల్ గుండ్లపోచంపల్లి డివిజన్‌లో కొనసాగుతున్న ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సింహా యాదవ్ పరిశీలించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సాయిపేట శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఓటర్లకు ఎన్యూమరేషన్ ఫారమ్‌ల పంపిణీ ప్రక్రియను పరిశీలించి, సంబంధిత అధికారులతో చర్చించారు. అనంతరం నర్సింహా యాదవ్ మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఓటరు తప్పనిసరిగా ఎన్యూమరేషన్ ఫారమ్‌ను పూర్తి చేసి సంబంధిత బీఎల్ఓకు సమర్పించాలని సూచించారు. ఫారమ్‌ను సక్రమంగా సమర్పించిన వారి పేర్లు మాత్రమే తుది ఓటరు జాబితాలో కొనసాగుతాయని పేర్కొంటూ, ప్రతి ఒక్కరూ ఈ ప్రక్రియను బాధ్యతాయుతంగా పూర్తి చేయాలని కోరారు. అలాగే కాంగ్రెస్ పార్టీ బూత్ లెవెల్ ఏజెంట్లు (BLAలు) ప్రతి ఇంటిని సందర్శించి అర్హులైన ఓటర్లందరికీ ఎన్యూమరేషన్ ఫారమ్‌లు అందేలా చూడాలని సూచించారు. ఏ ఒక్క అర్హుడి ఓటు కూడా తొలగించబడకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గుండ్లపోచంపల్లి డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సాయిపేట శ్రీనివాస్, మాజీ సర్పంచ్ బండారి నరేందర్, ఎస్సీ సెల్ అధ్యక్షులు కుండా భాను చందర్, కావలి భాస్కర్, బండారి వెంకటేట్, షబ్బీర్, కేసరి భాను చందర్, బాలకృష్ణ, బీఎల్ఓలు శశిధర్ రెడ్డి, విజయ్, జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# గద్దెగూడెంలో ఏరువాక పౌర్ణమి వేడుకలు



**జయభేరి, దేవరకద్ర :**

మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం పరిధిలోని దేవరకద్ర మండలం గద్దెగూడెంలో సోమవారం సాయంత్రం ఏరువాక పౌర్ణమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ పులగల మంగమ్మ, వెంకట రాములుతోపాటు గ్రామ పెద్దలు బాలగణేష్, మందగిరి వెంకట రమణ, ఉప్పుగంటి వెంకటేష్, కండక్టర్ నరసింహులు, వేముల కృష్ణసాగర్ లతోపాటు గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# చిన్నారులకు పోలియో చుక్కలు ఎమ్మెల్యే



**జయభేరి, దేవరకద్ర :**

మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం కేంద్రంలో సోమవారం జరిగిన పల్స్ పోలియో కార్యక్రమంలో దేవరకద్ర నియోజకవర్గం ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి (జిఎంఆర్) పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో నిర్వహించిన పోలియో కార్యక్రమంలో ఆస్పత్రి వైద్యాధికారి, సిబ్బందితో కలిసి చిన్నారులకు ఎమ్మెల్యే జిఎంఆర్ పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ 5 సంవత్సరాల లోపు ఉన్న ప్రతి చిన్నారికి విధిగా తల్లిదండ్రులు పోలియో చుక్కలు వేయించాలని కోరారు. ఈ విషయంలో ఎట్టి పరిస్థితుల్లో నిర్లక్ష్యం కనబరచారాదన్నారు. పోలియో రహిత సమాజానికి ప్రతి ఒక్కరం సమిష్టిగా కృషి చేద్దామన్నారు. ఈ సందర్భంగా ఆసుపత్రి వైద్యాధికారి తో మాట్లాడి ఎమ్మెల్యే అన్ని విషయాలు అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజాప్రతినిధులు కార్యకర్తలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# యాదాద్రి థర్మల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా బైక్ ర్యాలీ

**జయభేరి, యాదాద్రి :**

యాదాద్రి థర్మల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా విద్యుత్ ఇంజనీర్లు, ఉద్యోగులు చేపట్టారు. నల్లబ్యాడ్జీలతో నిరసనకు దిగారు. యాష్ హ్యాండ్లింగ్, బొగ్గు హ్యాండ్లింగ్ టెండర్లు వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేసారు. ప్రైవేటీకరణ జరిగితే పోరాటం ఉధృతం చేస్తామని హెచ్చరించారు. విధులు బంద్ చేస్తామని యాజమాన్యానికి అల్టిమేటం ఇచ్చారు.

# అర్ధరాత్రి గిరిజన బాలికల హాస్టల్‌లో కలకలం

- హాస్టల్ భవనం పైనుంచి దూకిన ఇంటర్ విద్యార్థిని మహేశ్వరి
- కాలు విరగడంతో గాంధీ ఆస్పత్రికి తరలింపు
- ఘటనపై విచారణ ప్రారంభం
- వికారాబాద్ జిల్లా తాండూరు మండలం జిన్ గుర్తి గ్రామ సమీపంలో ఉన్న హాస్టల్లో సంఘటన

**జయభేరి, వికారాబాద్ జిల్లా :**

వికారాబాద్ జిల్లా తాండూరు మండలం జిన్గుర్తి గ్రామ శివారులో ఉన్న గిరిజన బాలికల వసతి గృహంలో సోమవారం అర్ధరాత్రి జరిగిన ఘటన కలకలం రేపింది. హాస్టల్‌లో ఉంటూ ఇంటర్ రెండో సంవత్సరం చదువుతున్న విద్యార్థిని మహేశ్వరి హాస్టల్ భవనం పై నుంచి దూకినట్లు సమాచారం. ఈ ఘటనలో ఆమె కాలుకు తీవ్ర గాయమై ఎముక విరగడంతో తొలుత స్థానికంగా ఉన్న ప్రభుత్వ జిల్లా ఆసుపత్రికి తరలించి లో చికిత్స అందించారు.

అనంతరం మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌లోని గాంధీ ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం ఆమె ఆరోగ్య పరిస్థితిపై వైద్యులు పర్యవేక్షణ కొనసాగిస్తున్నారు. విద్యార్థిని భవనం పై నుంచి ఎందుకు దూకింది అనే విషయంపై స్పష్టత రావాల్సి ఉంది. కుటుంబ సమస్యల కారణంగానా, లేక ఇతర వ్యక్తిగత లేదా విద్యాసంబంధిత కారణాలున్నాయా అనే కోణంలో అధికారులు విచారణ చేపట్టినట్లు తెలుస్తోంది.

ఘటనపై సమాచారం అందుకున్న సంబంధిత అధికారులు హాస్టల్‌ను సందర్శించి వివరాలు సేకరిస్తున్నారు. విద్యార్థినితో పాటు హాస్టల్ సిబ్బంది, తోటి విద్యార్థుల నుంచి కూడా వివరాలు తెలుసుకునే ప్రయత్నం జరుగుతోంది. ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు, అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది. విచారణ అనంతరం అసలు కారణాలు వెల్లడయ్యే అవకాశం ఉంది.

# జీడిమెట్లలో రోడ్డు ప్రమాదం.. డివైడర్ను ఢీకొట్టిన డీసీఎం

- డ్రైవర్ కు తీవ్ర గాయాలు

**జయభేరి, మేడ్చల్ :**

పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని జీడిమెట్ల వద్ద భారీ రోడ్డు ప్రమాదం జరిగింది. కొంపల్లి నుంచి సుచిత్ర వైపు వెళ్తున్న డీసీఎం వాహనం అదుపుతప్పి డివైడర్ను, అనంతరం పక్కనే వెళ్తున్న ఆర్టీసీ బస్సును బలంగా ఢీకొట్టింది. ఈ ఘటనలో బస్సులోని 10 మంది ప్రయాణికులు సురక్షితంగా బయటపడగా.. డీసీఎం డ్రైవర్కు తీవ్ర గాయాలయ్యాయి.

# వరణుడా.. కరుణించవా...

■ **పుట్టపల్లిలో వర్షం కోసం పూజలు**

**జయభేరి, దేవరకద్ర :**





మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం పరిధిలోని కౌకుంట్ల మండలం పుట్టపల్లిలో వరుణుడి కరుణ కోసం స్థానిక శివాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. శివలింగానికి జలాభిషేకం నిర్వహించారు. వర్షాకాలం ప్రారంభమై చాలా రోజులు గడుస్తున్నప్పటికీ అనుకున్న స్థాయిలో వర్షాలు కురువకపోవడంతో గ్రామస్తులు స్థానిక శివాలయంలో ఈ పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ సందర్భంగా స్థానిక శివాలయంలో ముందుగా ఘటాభిషేకం పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం గణపతి పూజ చేసి శివలింగానికి పంచామృతాలతో మహాన్యాస రుద్రాభిషేకం



పూజా కార్యక్రమాన్ని కూడా నిర్వహించారు. అలాగే గ్రామంలోని గ్రామదేవతలకు కాయ కర్పూరాలు సమర్పించారు.

అనంతరం గ్రామ చివరిలో ఉన్న వ్యవసాయ బావి వద్దకు వెళ్లి అక్కడ గంగమ్మ తల్లికి పూజ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అక్కడి నుంచి గ్రామ భక్తులు హర హర మహాదేవ.. శంభో శివ.. శివ శంకర.. అంటూ గ్రామస్తులు పెద్ద ఎత్తున నినాదాలు ఇస్తూ నీటి బిందెలతో వచ్చి శివలింగానికి రుద్రం, నమకం, చమకాలతో ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని యువకులు, మహిళలు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. పవిత్ర ఏరువాక పౌర్ణమి సందర్భంగా ఈ విధంగా శివుడికి జలాభిషేకం చేయడం వల్ల ఆ పరమేశ్వరుడు అనుగ్రహించి వర్షాలు కురిపిస్తాడన్న ప్రగాఢ విశ్వాసంతో గ్రామస్తులు ఈ పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. వీరశైవ ఆగమోక్త ప్రకారంగా అర్చకులు సురేష్ స్వామి ఆధ్వర్యంలో శాస్త్రోక్తంగా ఈ పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకుడు సురేష్ స్వామి మాట్లాడుతూ ఘటాభిషేకం చేయటం వల్ల పాడిపంటలు బాగా పండి సకల దోషాలు తొలగిపోతాయన్నారు. అంతే కాకుండా గ్రామం సుభిక్షంగా ఉంటుందన్నారు. ఈ పూజా కార్యక్రమంలో గ్రామ పెద్దలు, రైతులు, మహిళలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ పూజా కార్యక్రమంతో గ్రామంలోని వీధులన్నీ పండుగ వాతావరణాన్ని తలపించాయి.



## 2న దేవరకద్రలో కోర్టు ప్రారంభం

■ **కోర్టు భవనాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే జిఎంఆర్**

**జయభేరి, దేవరకద్ర :**

మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం కేంద్రంలో నూతనంగా నిర్మించిన కోర్టు భవనాన్ని సోమవారం దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి (జిఎంఆర్) పరిశీలించారు. ఈ సందర్భంగా కోర్టు భవన ఏర్పాట్లను ఎమ్మెల్యే జిఎంఆర్ స్వయంగా పరిశీలించారు. వచ్చే నెల 2న కోర్టును దేవరకద్రలో ప్రారంభించనున్నారు. దీంతో కోర్టు భవన నిర్మాణ పనులను ఎమ్మెల్యే జిఎంఆర్ పరిశీలించి సంబంధిత అధికారులతో అన్ని విషయాలను అడిగి తెలుసుకున్నారు. అలాగే స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో దేవరకద్ర, కౌకుంట్ల మండలాలకు చెందిన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఎమ్మెల్యే జిఎంఆర్ ప్రొసీడింగ్స్ లను అందజేశారు. అలాగే నూతన మండలం మరియు మున్సిపాలిటీ కాంగ్రెస్ అధ్యక్షులకు ఎమ్మెల్యే జిఎంఆర్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## గోపన్ పల్లిలో ఏరువాక సంబరం



**జయభేరి, దేవరకద్ర :**

మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గ పరిధిలోని దేవరకద్ర మండలం గోపన్ పల్లి లో సోమవారం ఏరువాక సంబరాన్ని ఘనంగా నిర్వహించారు. ఆనందోత్సాహల మధ్య జరిగిన ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ బాలరాజు అధ్యక్షతన ఏరువాక తాడు తెంపే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏరువాక తాడు తెంపిన వారికి సర్పంచ్ బాలరాజు రూ.1016 నగదు బహుమతిని అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తుల అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## 13 మంది అరెస్ట్

**జయభేరి, మేడిపల్లి :**

బోడుప్పల్‌లోని దేవేందర్ నగర్ కాలనీలో అనోప్ కుమార్ అనే వ్యక్తి గృహప్రవేశ కార్యక్రమం చేస్తుండగా, ఆ సమయంలో జరిగిన చిన్న గొడవను మనసులో పెట్టుకొని, దేవేందర్ నగర్ లో ఉండే 15 నుండి 20 మంది వ్యక్తులు చంపాలనే ఉద్దేశంతో ద్విచక్ర వాహనంల పైన వచ్చి వారి వెంట తేచుకున్న కర్రలు, హాకీ స్టిక్స్ తో అనూప్ కుమార్, వాళ్ళ కుటుంభ సభ్యులను ఎక్కడ పడితే అక్కడ కొట్టి అక్రమముగా ఇంట్లోకి ప్రవేశించి ఇంట్లో ఉన్న వస్తువలను పగులగొట్టి బయట పార్కు చేసి ఉన్న కార్లు, బైకులను డ్యామేజ్ చేసి అక్కడి నుండి పారిపోయినారు. ఈ క్రమములో ఆ ఇంటి ప్రక్కనే ఉన్న "విష్ణు గౌడ్" అనే విలేకరి ఆ ఘటనను తన సెల్ ఫోన్ నందు వీడియో తీస్తుండగా, వారు చూసి అతనిని కొట్టినారు. ఈ విషయములో రెండు కేసులు Cr.No 1) 935/2026, 2) 937/2026 నమోదు అయినవి. ఈ సంఘటన పైన మేడిపల్లి పోలీస్ వారు దర్యాప్తు చేపట్టి, సంఘటనకు కారకులైన 13 మంది వారి పేర్లు 1) వసురి సాయి కుమార్ (33), 2) పులి ప్రదీప్ కుమార్ (32), 3) కేమిడి రామక్రిష్ణ (23), 4) కొమ్ము వేణు (21), 5) ఆరుట్ల సుశాంత్ రెడ్డి (25), 6) తాటికాయల విష్ణు (23), 7) కుంకుడుపాముల ఉదయ కుమార్ (22), 8) మహమ్మద్ అక్తర్ (25), 9) మేడికొండ సంతోష్ కుమార్ (24), 10) కదురు సాయి తేజ (21), 11) అకునూరి అరుణ్ (20), 12) తొండ మహేష్ (32), 13) వసురి యాకయ్య (60) లను తేది 28.06.2026 నాడు రాత్రి అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించడం జరిగింది. ఈ ఘటనలో పాల్గొనిన మిగతా వారిని కూడా పట్టుకొని అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించి కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. ఈ సందర్భముగా మేడిపల్లి ఇన్స్ పెక్టర్ D. జలందర్ రెడ్డి మాట్లాడుతూ..దేవేందర్ నగర్ కాలనీలో ఇలాంటి సంఘటనలు జరుగకుండా చూస్తామని, పెట్రోల్లింగ్ పెంచుతామని, గంజాయి మూకల చర్యలను నిరోదిస్తామని చెప్పినారు.

## కేటీఆర్, సబితా ఇంద్రరెడ్డి దిష్టి బొమ్మలు దగ్ధం చేసిన కాంగ్రెస్ నాయకులు.

**జయభేరి, రంగారెడ్డి :**

మహేశ్వరం నియోజకవర్గం మండల కేంద్రంలో ప్రెస్ మీట్ నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు టీపీసీసీ మెంబర్ దేప భాస్కర్ రెడ్డి. కేటీఆర్ విమర్శలకు గట్టి కౌంటర్ ఇచ్చి అనంతరం మహేశ్వరంలో కేటీఆర్ మరియు స్థానిక ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి గార్ల దిష్టిబొమ్మలను కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు రోడ్డుపై దహనం చేసి తమ నిరసన వ్యక్తంచేశారు. మహేశ్వరంలో బహిరంగ సభలో బీఆర్ఎస్ నాయకుడు కేటీఆర్, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన అహంకార పూరిత వ్యాఖ్యలను కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండించిన మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు టీపీసీసీ మెంబర్ దేప భాస్కర్ రెడ్డి. దేప భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ... ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారిపై కేటీఆర్ చిల్లర వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదు, ప్రజల మద్దతుతో నడుస్తున్న రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వాన్ని చూసి కేటీఆర్‌కు ఓర్వలేకపోతున్నారు. 420 అబద్ధాలతో పదేళ్లు రాష్ట్రాన్ని ఆగం చేసిన చరిత్ర బీఆర్ఎస్‌ది. రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణలో రైతురాజ్యం.. కేటీఆర్ అహంకారానికి ప్రజలే బుద్ధి చెబుతారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు, డివిజన్ అధ్యక్షులు, మాజీ ఎంపీటీసీలు, సర్పంచులు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పేదల చీకటి వాడలో వెలుగులు

■ **కౌకూర్ వాంబే కాలనీలో చీకట్లకు చెక్ - అడుగడుగున వీధి దీపాలు**

■ **నిత్యం ప్రజాసేవలో కాంగ్రెస్ నేత తుడిమెల్ల మల్లికార్జున్**

■ **పేదల నాయకుడుగా ప్రజల మనసులో తుడిమెల్ల మల్లికార్జున్**

**జయభేరి, కీసర సర్కిల్ :**





మల్కాజిగిరి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, సామాజిక కార్యకర్త తుడిమెళ్ల మల్లికార్జున్ నిరంతర కృషి, మైనంపల్లి హనుమంతరావు సహకారం ఫలితంగా, కౌకూర్‌లోని అత్యంత వెనుకబడిన వాంబే కాలనీలో 42 నూతన వీధి దీపాలను ఎంఎంసీ విద్యుత్ శాఖ ఏర్పాటు చేసింది. టీడీపీ, బీజేపీ ప్రభుత్వాల హయాంలో నిర్మించిన ఈ వాంబే కాలనీలో అత్యంత నిరుపేదలు, దారిద్ర్య రేఖకు దిగువన జీవిస్తున్న కుటుంబాలు నివసిస్తున్నప్పటికీ, ఇంతకాలం వీధి దీపాల వంటి కనీస సౌకర్యం కూడా అందుబాటులో లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఎంఎంసీ ఏర్పడిన అనంతరం ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తూ, మల్కాజిగిరి జోన్ వ్యాప్తంగా అభివృద్ధి పనులు వేగంగా కొనసాగుతున్నాయని, ముఖ్యంగా జోనల్ కమిషనర్ సంచిత్ గంగ్వార్, IAS సహకారంతో మౌలిక వసతుల అభివృద్ధి మరింత వేగవంతమైందని తుడిమెళ్ల మల్లికార్జున తెలిపారు. ఈ సందర్భంగా ఆయన జోనల్ కమిషనర్ కి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ఈ పనులను త్వరితగతిన పూర్తి చేయడంలో విశేష సహకారం అందించిన ఎంఎంసీ మల్కాజిగిరి జోన్ విద్యుత్ శాఖ డీఈ కవితకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వాంబే కాలనీ అధ్యక్షుడు చందు, శ్రీకాంత్, కోటి చారి, ముజమ్మిల్ ఖాన్, రాజ్‌కుమార్, సందీప్, రాజు, ఎల్లయ్య, కిషోర్, యాదగిరి, రమేష్, కిరణ్, లావణ్య, రాధిక, నర్సమ్మ తదితరులు పాల్గొన్నారు.

# చలో హన్మకొండ..

■ **బూత్ సమ్మేళనానికి బయలుదేరిన బిజేపి నాయకులు**

**జయభేరి, పరకాల, జూన్ 29:**



హన్మకొండలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీ గ్రౌండ్స్ వేదికగా సోమవారం జరుగుతున్న బీజేపీ 'బూత్ సమ్మేళనం' కార్యక్రమానికి పరకాల పట్టణ బీజేపీ శాఖ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు భారీ కాన్వాయ్‌తో తరలివెళ్లారు. ఈ సందర్భంగా పార్టీ జెండాను ఆవిష్కరించిన పరకాల పట్టణ అధ్యక్షులు గాజుల నిరంజన్ మాట్లాడుతూ బూత్ స్థాయి నుండే పార్టీని బలోపేతం చేయడమే ఈ సమ్మేళనం ముఖ్య ఉద్దేశ్యమని పేర్కొన్నారు. జాతీయ నాయకత్వం దిశానిర్దేశం చేస్తున్న ఈ కార్యక్రమంలో పాల్గొనడం పార్టీ శ్రేణులకు నూతన ఉత్సాహాన్నిస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ ప్రయాణంలో కార్యకర్తలు క్రమశిక్షణతో వ్యవహరించి, కార్యక్రమం విజయవంతానికి సహకరించాలని ఆయన కోరారు. ఈ యొక్క కార్యక్రమంలో బిజెపి పరకాల మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కుక్కల విజయ్ కుమార్, ఆకుల లావణ్య శ్రీధర్, పి ఏ సి ఎస్ వైస్ చైర్మన్ చందుపట్ల రాజేందర్ రెడ్డి, పట్టణ ప్రధాన కార్యదర్శి పాలకుర్తి తిరుపతి,నాయకులు మార్త బిక్షపతి, మార్త రాజభద్రయ్య, మిడిదొడ్డి నరేష్, మెంతుల స్వప్న సురేష్, ముత్యాల కోమల దేవేందర్, పిట్ట కిషోర్, పావుశెట్టి సునీత, దజ్జనాధుల కిరణ్, కానుగుల గోపీనాథ్, వీర్ల సమ్మయ్య, బీరం రాజిరెడ్డి, దాసరి వెంకటేశ్వర్లు, ఉడుత చిరంజీవి, సంఘ నరేష్, బీరం రాజిరెడ్డి, బొచ్చు నరేందర్, సదా మధుకర్, సారంగ నరేష్, చిదిరిక అశోక్, తాడిశెట్టి రజినీకాంత్, ఆకుల రాజేందర్, ఆకుల రాంబాబు, ఒంటేరు వీరష్, కక్కు రాజు, గునీగంటి రఘుపతి, తడక పూర్ణ చందర్, బూర వెంకటేశ్వర్లు, దారుణ సుదర్శన్, పరకాల వార్డుల నుండి అధిక సంఖ్యలో పార్టీ నాయకులు, కార్యకర్తలు తరలివెళ్లారు.

## బెల్ట్ షాపులు ఉన్నందుకు కరెంట్ కట్

**జయభేరి, వరంగల్, జూన్ 29 :**

జనగామ జిల్లా చిల్పూర్ మండలంలోని నష్కల్ గ్రామం మద్యపాన రహిత గ్రామంగా మారాలని ఇటీవల తీర్మానం చేసుకుంది. అదే లక్ష్యంతో ఒక నిర్ణయాన్ని అమలు చేసింది. గ్రామంలో గుట్టుచప్పుడు కాకుండా మద్యం విక్రయిస్తున్న ఆరుగురి ఇళ్లకు అధికారులు విద్యుత్ కనెక్షన్లను పూర్తిగా తొలగించారు. మద్యం రహిత గ్రామం కోసం గతంలో గ్రామసభలో ఏకగ్రీవంగా తీసుకున్న నిర్ణయం మేరకే ఈ చర్యలు తీసుకున్నట్లు సర్పంచ్ శాతబోయిన రాజు స్పష్టం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ఈ విషయం హాట్ టాపిక్ అవుతోంది.గ్రామ పెద్దలు తెలిపిన వివరాల ప్రకారం... చిల్పూర్ మండలంలోని నష్కల్ గ్రామంలో విచ్చలవిడిగా బెల్ట్ షాపులు నడవడం వల్ల స్థానిక యువత మద్యానికి ఆకర్షితులవుతున్నారు. దీనివల్ల వారు చెడు అలవాట్లకు బానిసలై భవిష్యత్తును పాడు చేసుకునే ప్రమాదం ఉందని చాలా మంది గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేశారు. యువత భవిష్యత్తును, కుటుంబాల బాగును దృష్టిలో ఉంచుకుని, గ్రామంలో మద్యపానాన్ని పూర్తిగా నియంత్రించాలని గతంలోనే గ్రామసభలో ప్రత్యేక తీర్మానం చేశారు. ఈ నిబంధనలను ఉల్లంఘించి ఎవరైనా గ్రామంలో మద్యం విక్రయిస్తే వారి రేషన్ కార్డు, కరెంటుతో పాటు ఇతర ప్రభుత్వ సౌకర్యాలను కూడా నిలిపివేస్తామని సర్పంచ్ శాతబోయిన రాజు హెచ్చరించారు. గొప్ప చరిత్ర, ఆధ్యాత్మిక విలువలు ఉన్న నష్కల్ గ్రామాన్ని ఆదర్శవంతమైన మద్యపాన రహిత గ్రామంగా తీర్చిదిద్దాలనే దృఢ సంకల్పంతో సర్పంచ్ శాతబోయిన రాజు నేతృత్వంలో గ్రామ పెద్దలు ఈ కఠినమైన నిర్ణయానికి వచ్చారు. ఈ మేరకు ప్రజలందరితో కలిసి గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఒక ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించి, బెల్ట్ షాపులను పూర్తిగా నిషేధిస్తున్నట్లు తీర్మానించారు. కాగా, ప్రస్తుతం కరెంటు కనెక్షన్ కోల్పోయిన వ్యక్తులు, ఇకపై గ్రామంలో ఎలాంటి మద్యం అమ్మేది లేదని అధికారికంగా బాండు పేపర్ రాసి ఇస్తేనే.. వారి ఇళ్లకు విద్యుత్ సరఫరాను పునరుద్ధరిస్తామని పంచాయతీ వర్గాలు స్పష్టం చేశాయి

## స్థానిక ప్రజలపై భారీ ట్రాఫిక్ చలాన్ల భారం తొలగించాలి

■ **ఉప్పల్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ నాగరాజు గారికి వినతిపత్రం అందజేసిన ఇర్షాద్ ఖాన్ (ఉప్పల్ ఖాన్)**



**జయభేరి, ఉప్పల్, జూన్ 29 :**

వరంగల్ హైవే ట్రాఫిక్ డైవర్షన్ కారణంగా పిస్తా హౌస్ నుండి మండే మార్కెట్ వరకు ఉన్న రోడ్డుపై స్థానిక నివాసితులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ఇర్షాద్ ఖాన్ (ఉప్పల్ ఖాన్) తెలిపారు. ఈ సమస్యపై సోమవారం ఉప్పల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ నాగరాజుని మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఇర్షాద్ ఖాన్ మాట్లాడుతూ, ఈ రోడ్డులో సెయింట్ మార్క్స్ హై స్కూల్, లిటిల్ ఫ్లవర్ హై స్కూల్ వంటి పలు విద్యాసంస్థలు ఉన్నాయని, ప్రతిరోజూ వందలాది మంది తల్లిదండ్రులు తమ పిల్లలను పాఠశాలలకు తీసుకెళ్లి తిరిగి ఇంటికి వెళ్లే సమయంలో ట్రాఫిక్ డైవర్షన్ కారణంగా అనుకోకుండా కొన్ని మార్గాల్లో ప్రయాణిస్తున్నారని తెలిపారు. అయితే ట్రాఫిక్ సిబ్బంది వాహనాల ఫోటోలు తీసి రూ.1,200 నుంచి రూ.1,400 వరకు తప్పుదారి చలాన్లు విధిస్తున్నారని, కొంతమంది తల్లిదండ్రులకు వారానికి 2 నుంచి 4 చలాన్లు, అంటే రూ.4,000 నుంచి రూ.5,000 వరకు జరిమానాలు పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి భారీ చలాన్లు మధ్యతరగతి, పేద కుటుంబాలపై తీవ్రమైన ఆర్థిక భారం మోపుతున్నాయని, ప్రజలు ఉద్దేశపూర్వకంగా ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించడం లేదని, సరైన మార్గదర్శకాలు లేకపోవడం మరియు డైవర్షన్ల కారణంగానే ఈ పరిస్థితి ఏర్పడుతోందని తెలిపారు. కాబట్టి స్థానిక ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని.. పిస్తా హౌస్-మండే మార్కెట్ రోడ్డుపై స్థానికులకు విధిస్తున్న తప్పుదారి చలాన్లను నిలిపివేయాలని, ప్రజలకు సరైన మార్గనిర్దేశం చేయాలని, స్పష్టమైన ట్రాఫిక్ సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని, పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రులకు ప్రత్యేక వెసులుబాటు కల్పించాలని ట్రాఫిక్ శాఖను కోరారు. ఈ విషయంపై సానుకూలంగా స్పందించి స్థానిక ప్రజలకు న్యాయం చేయాలని ఇర్షాద్ ఖాన్ (ఉప్పల్ ఖాన్) ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ నాగరాజుని కోరారు.

# మాజీ మంత్రిని విమర్శించే అర్హత ముఖ్యమంత్రికి లేదు



జయభేరి, దేవరకొండ :

నల్గొండ జిల్లా అభివృద్ధి ప్రదాత మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డిని విమర్శించే అర్హత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి లేదు BRS రాష్ట్ర నాయకులు కేతావత్ భీల్యా నాయక్ జిల్లా అభివృద్ధి ప్రదాత మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి ని విమర్శించే అర్హత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి లేదు BRS రాష్ట్ర నాయకులు కేతావత్ భీల్యా నాయక్ అన్నారు. నల్గొండ జిల్లా పర్యటనకు వచ్చిన ముఖ్యమంత్రి మతిస్థిమితం కోల్పోయి మాట్లాడుతున్నారు అని అన్నారు.

గతంలో కాంగ్రెస్ పాలన లో నల్గొండ జిల్లాను ఎడారిగా మార్చారని ఒక్క ఎకరానికి కూడా సాగునీరు ఇవ్వలేదని ఆరోపించారు. అదే విధంగా మిషన్ భగీరథ ద్వారా ప్రతి ఇంటికి తాగునీరు అందించిన ఘనత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కి మరియు మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి కే దక్కుతుందని అన్నారు. ఫ్లోరైడ్ సమస్యతో ప్రజలు పడుతున్న ఇబ్బందులను గుర్తించిన మాజీ మంత్రి కెసిఆర్ ప్రతి ఇంటికి తాగునీరు అందించి ఫ్లోరిన్ బారినుండి విముక్తి కల్పించాడు. కాంగ్రెస్ నాయకులు ప్రచారాలు , హంగులు ఆర్భాటాలకు తప్ప ప్రజల చేసింది ఏమీ లేదని అన్నారు.

420 హామీలు ఇచ్చి ప్రజలకు మోసం చేశారని మండిపడ్డారు. అదే విధంగా కాంగ్రెస్ పాలనలో రైతులకు తీవ్ర అన్యాయం జరిగిందని ఆరోపించారు. రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర లేదని , రైతుల పండించిన పంటను కొనుగోలు చేయకుండా ప్రభుత్వం రైతులను ఇబ్బందులకు గురిచేసిందని ఆరోపించారు అదే విధంగా రైతు బంధు కూడా ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని విమర్శించారు.

ఈ ప్రభుత్వం కి ప్రజలు , రైతులు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. మళ్లీ మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి సారథ్యం లో నల్గొండ జిల్లా లో 12 అసెంబ్లీ నియోజకవర్గాలలో మళ్లీ గులాబీ జెండా ఎగరడం ఖాయం అని ఆయన అన్నారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే మళ్లీ కేసీఆర్ ముఖ్యమంత్రి కావాలని అన్నారు. కేసీఆర్ పాలనలో తెలంగాణ అభివృద్ధి చెందిందని అన్నారు.



## అధిక ఫీజులు వసూలు చేస్తున్న పాఠశాల పై చర్యలు తీసుకోవాలి

- ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షులు బొచ్చు కళ్యాణ్

జయభేరి, పరకాల, జూన్ 29:

ఎస్ఎఫ్ఐ పరకాల పట్టణ కమిటీ ఆధ్వర్యంలో అంబేద్కర్ కూడలి వద్ద ధర్నా నిర్వహించడం జరిగింది ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షుడు బొచ్చు కళ్యాణ్ మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలలో అధిక ఫీజులు వసూలు చేస్తున్న పాఠశాలపై తక్షణమే చర్యలు తీసుకోవాలని అదేవిధంగా ప్రైవేట్ పాఠశాలలు బుక్ స్టాల్ వారికి అప్పజెప్పి ఇష్ట రీతిగా విద్యార్థుల దగ్గర పుస్తకాల పేరుతో బుక్ స్టాల్ దందాకు పాల్పడుతున్నారు వెంటనే అధికారులు స్పందించి బుక్స్ స్టాల్ పై చర్యలు తీసుకోవాలి విద్యార్థులు దగ్గర పుస్తకాలు పేరుతో ఫస్ట్ క్లాస్ సెకండ్ క్లాస్ విద్యార్థులకు ఐదువేల రూపాయలు ఆరూ వేల రూపాయలు ,వసూళ్లకు పాల్పడుతున్నారు అలాంటి బుక్స్ స్టాల్ పై చర్యలు తీసుకోవాలి లేదంటే ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని అన్నారు ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ పరకాల పట్టణ అధ్యక్షుడు బొచ్చు ఈశ్వర్ జిల్లా కమిటీ సభ్యుడు బొజ్జ హేమంత్ మండల కార్యదర్శి ప్రేమ్ పట్టణ ఉపాధ్యక్షుడు రోషన్ పాల్ మహేష్ విజయ్ పాల్గొన్నారు.

## ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు



జయభేరి, దేవరకొండ :

ఉద్యోగ విరమణ పొందుచున్న జున్నా రామకృష్ణా రెడ్డి SGT ప్రాథమిక పాఠశాల ఇద్దంపల్లి సన్మాన సభలో దేవరకొండ ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం సహ అధ్యక్షులు గంగిడి దామోదర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి అంకం చంద్రమౌళి, సంయుక్త కార్యదర్శి వనం బుచ్చయ్య, కార్యనిర్వాహక కార్యదర్శి, మహమ్మద్ యూసుఫ్ షరీఫ్ కార్యవర్గం సభ్యులు బొలుసాని సత్యనారాయణ, నాళ్ళ గోవర్ధన్, గంజి వాసుదేవులు, అప్పం వీరయ్య పాలుగోని దంపతులను షాలువతో సత్కరించి పెన్షనర్స్ సంఘంనకు ఆహ్వానించడం జరిగినది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రేపటినుండి రామకృష్ణా రెడ్డి సేవలు మన పెన్షనర్స్ సంఘంనకు అవసరం ఉందని తెలియజేసినారు. రామకృష్ణా రెడ్డి మాట్లాడుతూ సేవలు అందజేస్తాను అని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రాథమిక పాఠశాల విద్యార్డులు, సిబ్బంది, ఉన్నత పాఠశాల విద్యార్డులు, సిబ్బంది, కుటుంబ సభ్యులు, మిత్రులు, గ్రామస్తులు తదితరులు పాలుగొన్నారు.

## కుమ్మరుల సర్వసభ్య సమావేశాన్ని విజయవంతం చేయండి

జయభేరి, కొండమల్లేపల్లి :

నేడు పట్టణంలో నిర్వహించే దేవరకొండ నియోజకవర్గం సర్వసభ్య సమావేశాన్ని విజయవంతం చేయాలని తెలంగాణ రాష్ట్ర కుమ్మరి సంఘం కొండమల్లేపల్లి మండల కన్వీనర్ ఏరుకొండ రాము అన్నారు. తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం దేవరకొండ నియోజకవర్గం కన్వీనర్ తోటపల్లి కిరణ్ ఆధ్వర్యంలో కొండమల్లేపల్లి పట్టణంలోని సాయి కృప ఫంక్షన్ హాల్ లో ఉదయం 10 గంటలకు నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర,జిల్లా స్థాయి నాయకులు పాల్గొంటారని తెలిపారు. దేవరకొండ నియోజకవర్గం పరిధిలోని దేవరకొండ, చందంపేట, నేరేడు గొమ్ము,డిండి, కొండమల్లేపల్లి, చింతపల్లి, పెద్ద అడిసర్లపల్లి, గుడిపల్లి మండలాల పరిధిలో ఉన్న కుమ్మర సంఘం నాయకులు, ప్రజాప్రతినిధులు, బంధుమిత్రులు అధిక సంఖ్యలో ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. కార్యక్రమానంతరం బోజన కార్యక్రమం ఉంటుందని ఆయన అన్నారు. కుమ్మరుల ఐక్యత కోసం రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికపరంగా ఎదిగేందుకు ఇలాంటి సమైక్య సమావేశాలు ఎంతగానో దోహదం చేస్తాయన్నారు.

## మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ ని కలసిన మాజీ మంత్రి, ఎమ్మెల్యే



జయభేరి, దేవరకొండ :

కాంగ్రెస్ ప్రభుత్వం అక్రమ కేసులు పెట్టి 27 రోజులు జైలులో నిర్బంధించి చంచల్ గూడ జైలు నుండి విడుదల అయిన మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ ని హైదరాబాద్ తన నివాసంలో కలసిన మాజీ మంత్రి, ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి , బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ ,మాజీ ఎమ్మెల్యేలు డా.గాదరి కిశోర్ కుమార్ , గొంగడి సునీత ,కంచర్ల భూపాల్ రెడ్డి , కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి, హుజూర్నగర్ సమన్వయ కర్త ఒంటెద్దు నర్సింహ రెడ్డి, BRSV రాష్ట్ర అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ యాదవ్, మాజీ కార్పొరేషన్ చైర్మెన్లు పల్లె రవికుమార్ గౌడ్, రామచంద్ర నాయక్, కమిషన్ మాజీ మెంబర్లు కిశోర్ గౌడ్, విద్యాసాగర్, రాష్ట్ర నాయకులు వల్లమల్ల కృష్ణ, BRSV రాష్ట్ర ఉపాధ్యక్షులు పడాల సతీష్, కడారి స్వామి యాదవ్, మున్సిపల్ మాజీ చైర్మన్ సైదిరెడ్డి, నల్లగొండ పట్టణ అధ్యక్షుడు దేవేందర్ గౌడ్, జిల్లా నాయకులు బొడ్డు గోపాల్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## మర్ల మైసమ్మ ఆలయ అభివృద్ధి

- గుడి మధుసూదన్ రెడ్డి రూ.60 వేల విరాళం
- ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి చేతుల మీదుగా ఆలయ కమిటీకి నిధుల అందజేత




జయభేరి, ఉప్పల్ :

చిలుకానగర్‌లోని మర్ల మైసమ్మ ఆలయంలో భక్తులకు మరింత మెరుగైన సౌకర్యాలు కల్పించే దిశగా మరో అభివృద్ధి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఆలయ గర్భగుడి ప్రాంగణంలో భక్తులు సౌకర్యవంతంగా దర్శనం చేసుకునేందుకు రూ.60 వేల వ్యయంతో బేతం చెర్ల బండలు వేయించే పనులకు గుడి మధుసూదన్ రెడ్డి ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని, గుడి మధుసూదన్ రెడ్డి అందించిన రూ.60 వేల మొత్తాన్ని ఆలయ కమిటీ సభ్యులకు అధికారికంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధికి సహకరిస్తున్న గుడి మధుసూదన్ రెడ్డి సేవలను ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిని, గుడి మధుసూదన్ రెడ్డిని శాలువాలతో ఘనంగా సన్మానించి తమ కృతజ్ఞతలు తెలిపారు. ఆలయ అభివృద్ధి, భక్తుల సౌకర్యాల కోసం స్థానిక ప్రజాప్రతినిధులు, దాతలు కలిసి ముందుకు రావడం అభినందనీయమని కమిటీ సభ్యులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు, భక్తులు, కాలనీ పెద్దలు పాల్గొన్నారు.

## అవసరమైన చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యేకు హామీ

- ఉప్పల్ జోనల్ కమిషనర్‌ను కలిసి పలు ప్రజా సమస్యలపై చర్చించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి




జయభేరి, ఉప్పల్ :

ఉప్పల్ నియోజకవర్గ పరిధిలో ప్రజలు ఎదుర్కొంటున్న పలు సమస్యల పరిష్కారానికి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఉప్పల్ జోనల్ కమిషనర్ రాధిక గుప్తని మర్యాదపూర్వకంగా కలిసి చర్చించారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని కాలనీల్లో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులు, వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని చేపట్టాల్సిన పారిశుద్ధ్య చర్యలు, రోడ్డు మరమత్తులు ప్రజల నుంచి వచ్చిన పలు వినతులను జోనల్ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా సమస్యలను ప్రాధాన్యత ఆధారంగా త్వరితగతిన పరిష్కరించాలని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అధికారులను కోరారు. ప్రజలకు మెరుగైన పౌర సేవలు అందించేలా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. జోనల్ కమిషనర్ సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యేకు హామీ ఇచ్చారు. ప్రజా సమస్యల పరిష్కారమే తమ ప్రధాన లక్ష్యమని, అభివృద్ధి పనుల్లో ఎలాంటి నిర్లక్ష్యానికి తావులేకుండా నిరంతరం పర్యవేక్షణ కొనసాగిస్తామని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తెలిపారు.

# మన వరంగల్ వసీ మహేష్ దీక్షిత్ కొత్త ఐబీ ఛీఫ్



జయభేరి, వరంగల్, జూన్ 29 :

దేశ రక్షణ, అంతర్గత భద్రతకు సంబంధించిన అత్యంత కీలకమైన నిఘా విభాగం ఇంటెలిజెన్స్ బ్యూరో సరికొత్త బాస్‌ను కేంద్రం నియమించింది. భారత ప్రభుత్వ అత్యున్నత నియామకాల కమిటీ దేశ రక్షణ రంగంలోనే అత్యంత ప్రతిష్టాత్మకమైన ఈ పోస్టుకు తెలంగాణ కేడర్‌కు చెందిన సీనియర్ ఐపీఎస్ అధికారి డాక్టర్ మహేష్ దీక్షిత్‌ను నియమించింది. దేశవ్యాప్తంగా ఉన్న అంతర్గత భద్రతా సవాళ్లు, సరిహద్దు ఉగ్రవాదం, సైబర్ దాడుల ముప్పు పెరిగిపోతున్న వేళ.. ప్రధాని నరేంద్ర మోదీ, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్ టీమ్ ఈ వ్యూహాత్మక ఎంపిక చేసింది. ఈ నియామకంతో తెలుగు రాష్ట్రాలకు, ముఖ్యంగా తెలంగాణ ఐపీఎస్ కేడర్‌కు జాతీయ స్థాయిలో అరుదైన గౌరవం దక్కినట్లయింది. క్షేత్రస్థాయిలో నిఘా ఆపరేషన్లు అత్యంత విజయవంతంగా నిర్వహించిన ట్రాక్ రికార్డ్ మహేష్ దీక్షిత్‌కు ఉంది. గతంలో దేశంలోనే అత్యంత సున్నితమైన ప్రాంతమైన జమ్మూ కాశ్మీర్‌లో ఆయన చేసిన కౌంటర్‌ఇంటెలిజెన్స్ ఆపరేషన్స్ కేంద్ర ప్రభుత్వ పెద్దల ప్రశంసలు అందుకున్నాయి. షాడో ఆఫీసర్‌గా, టెక్‌సావీ నిఘా నిపుణుడిగా పేరు తెచ్చుకున్న ఒక తెలుగు కేడర్ అధికారి.. దేశ రక్షణ వ్యవస్థకు గుండెకాయ లాంటి ఐబీకి చీఫ్ అయ్యారు. నూతన ఐబీ చీఫ్‌గా బాధ్యతలు స్వీకరించబోతున్న డాక్టర్ మహేష్ దీక్షిత్ 1993 బ్యాచ్‌కు చెందిన ఐపీఎస్ అధికారి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కేడర్‌లో తన ప్రస్థానాన్ని ప్రారంభించిన ఆయన.. రాష్ట్ర విభజన అనంతరం తెలంగాణ కేడర్ కిందకు వచ్చారు. పోలీస్ సర్వీస్‌లో జాయిన్ అయిన మొదటి రోజు నుంచే టఫ్ ఆఫీసర్‌గా గుర్తింపు తెచ్చుకున్నారు. క్షేత్రస్థాయిలో లా అండ్ ఆర్డర్ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించడమే కాకుండా, తెరవెనుక జరిగే నేరాలను, దేశద్రోహ వ్యూహాలను ముందే పసిగట్టే ఇంటెలిజెన్స్ బ్రెయిన్ ఆయన సొంతం. కేంద్ర ప్రభుత్వ డెప్యుటేషన్‌పై ఇంటెలిజెన్స్ బ్యూరోలో అడుగుపెట్టిన తర్వాత మహేష్ దీక్షిత్ కెరీర్ గ్రాఫ్ వేగంగా పెరిగింది. ఐబీలో జాయింట్ డైరెక్టర్‌గా, అదనపు డైరెక్టర్‌గా అత్యంత కీలకమైన విభాగాలను ఆయన పర్యవేక్షించారు. 2024 సెప్టెంబర్‌లో కేంద్ర ప్రభుత్వం ఆయనను ఇన్‌సిటు ప్రాతిపదికన స్పెషల్ డైరెక్టర్ గా పదోన్నతి కల్పించింది. నిఘా రంగంలో దశాబ్దాల అనుభవం, క్లిష్టమైన కేసులను ఛేదించడంలో ఆయన చూపిన చొరవను గుర్తించి, ప్రస్తుత ఐబీ డైరెక్టర్ పదవీకాలం ముగిసిన తరుణంలో కేంద్రం ఆయనకు దేశ నిఘా పగ్గాలను అప్పగించింది. మహేష్ దీక్షిత్ కెరీర్‌లో జమ్మూ కశ్మీర్‌లో చేసిన సేవలే కీలకంగా మారాయి. కశ్మీర్ లోయలో ఉగ్రవాదం, సరిహద్దు దాటి వచ్చే చొరబాట్లు, లోకల్ స్లీపర్ సెల్స్ నెట్‌వర్క్ ఉధృతంగా ఉన్న సమయంలో ఆయన అక్కడ ఇంటెలిజెన్స్ విభాగంలో కీలక బాధ్యతలు నిర్వర్తించారు. టెర్రర్ ఫండింగ్ మూలాలను దెబ్బతీయడం, సరిహద్దు అవతలి నుంచి వచ్చే కోడెడ్ మెసేజ్‌లను డీకోడ్ చేయడం ద్వారా ఎన్నో భారీ ఉగ్రదాడులను ముందే భగ్నం చేయడంలో ఆయనది కీలక పాత్ర. ఆయన కాశ్మీర్‌లో ఉన్నప్పుడు సృష్టించిన హ్యూమన్ ఇంటెలిజెన్స్ నెట్‌వర్క్ నేటికీ నిఘా వర్గాలలో ఒక కేస్ స్టడీగా చెబుతుంటారు. లోకల్ ఇన్ ఫార్మర్ల ద్వారా సమాచారాన్ని సేకరించడంలో, టెక్నాలజీ ఆధారిత సర్వైలెన్స్‌ను సమన్వయం చేయడంలో మాస్టర్‌మైండ్‌గా నిలిచారు. కాశ్మీర్ ఆపరేషన్లలో చూపిన ఈ అసాధారణ ప్రతిభే ఆయనను ఢిల్లీలోని నార్త్ బ్లాక్ పెద్దలకు అత్యంత నమ్మకస్తుడైన ఆఫీసర్‌గా మార్చింది.

ఆ తర్వాత దేశవ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో అంతర్గత నిఘా గ్రిడ్‌ను బలోపేతం చేయడంలో విశేష కృషి చేశారు. భారతదేశంలో ఇంటెలిజెన్స్ బ్యూరో అనేది దేశ అంతర్గత భద్రతను కాపాడే అత్యున్నత రహస్య నిఘా సంస్థ. విదేశీ నిఘా కోసం రా పనిచేస్తుంటే, దేశ సరిహద్దుల లోపల జరిగే విద్రోహ చర్యలు, తీవ్రవాదం, నక్సలిజం, అంతర్గత కల్లోలాలను అణచివేయడానికి ఐబీ శ్రమిస్తుంది. అటువంటి సంస్థకు డైరెక్టర్‌గా బాధ్యతలు చేపట్టడం అంటే ముళ్ల కిరీటాన్ని ధరించడమే. ప్రస్తుత డిజిటల్ యుగంలో నూతన ఐబీ చీఫ్ మహేష్ దీక్షిత్ ముందు చాంతాడంత సవాళ్లు ఉన్నాయి. సైబర్ వార్‌ఫేర్, డిజిటల్ దాడులు, ప్రభుత్వ డేటా హ్యాకింగ్ ప్రయత్నాలు, డీప్‌ఫేక్, సోషల్ మీడియా ప్రాపగాండాకు బ్రేక్ వేయడం. దేశంలోని ప్రధాన నగరాల్లోని స్లీపర్ సెల్స్ కదలికలపై డేగకన్ను వేసి ఉంచడం ఇవన్నీ నియంత్రించడం ఆయన ముందు ఉన్న సవాళ్లు. రాబోయే రోజుల్లో దేశీయంగా, అంతర్జాతీయంగా ఎదురయ్యే సరికొత్త భద్రతా సవాళ్లను ఎదుర్కోవడానికి ఒక డైనమిక్, యాక్షన్‌ఓరియెంటెడ్ ఆఫీసర్ అవసరమని భావించే మహేష్ దీక్షిత్‌ను ఎంపిక చేశారు.




## రేణుక ఎల్లమ్మ దేవాలయంలో రాజ శ్యామల హోమం

జయభేరి, ఉప్పల్ :

మాజీ కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ ఆధ్వర్యంలో న్యూ రాఘవేంద్ర నగర్ రేణుక ఎల్లమ్మ దేవాలయంలో రాజ శ్యామల హోమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ శాంతి పది సంవత్సరాలు నాచారం డివిజన్ కార్పొరేటర్ గా అవకాశం కల్పించిన నాచారం డివిజన్, హెచ్ఎంటి అన్నగారు డివిజన్ ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా డివిజన్ ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని ప్రత్యేకంగా ఈ హోమం తలపెట్టినట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాచారం, హెచ్ఎంటి నగర్ డివిజన్ బారాసా నాయకులు కార్యకర్తలు పుర ప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గొని అన్నదానంలో పాల్గొన్నారు.

## ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు



జయభేరి, ఉప్పల్ :

చైల్డ్ డెవలప్‌మెంట్ ప్రాజెక్ట్ ఆఫీసర్ (CDPO) స్వాతి సోమవారం సైనిక్‌పురిలోని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో మహిళలు, చిన్నారుల సంక్షేమం, అంగన్‌వాడీ సేవల మెరుగుదల, ప్రభుత్వ సంక్షేమ పథకాల సమర్థవంతమైన అమలు వంటి అంశాలపై చర్చించారు. ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందేలా సమన్వయంతో పనిచేయాలని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సూచించారు.

## టిపిసిసి ఓబిసి జోగులాంబ గద్వాల జిల్లా అబ్జర్వర్ గా రాజమూరి శ్రీనివాసులు



జయభేరి, దేవరకద్ర :

టిపిసిసి ఓబీసీ జోగులాంబ గద్వాల జిల్లా అబ్జర్వర్ గా మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం కేంద్రానికి చెందిన రాజమూరి శ్రీనివాసులును సోమవారం పార్టీ అధిష్టానం నియమించింది. తెలంగాణ రాష్ట్ర టిపిసిసి ఓబీసీ శాఖ అన్ని జిల్లాలకు అబ్జర్వర్లను నియమించింది. అందులో భాగంగానే దేవరకద్ర కు చెందిన తెలంగాణ రాష్ట్ర ఓబిసి వైస్ చైర్మన్ గా ఉన్న రాజమూరి శ్రీనివాసులను జోగులాంబ గద్వాల జిల్లా టిపిసిసి ఓబీసీ అబ్జర్వర్గా నియమించింది. ఈ సందర్భంగా రాజమూరి శ్రీనివాసులు మాట్లాడుతూ తమపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా పనిచేస్తానన్నారు. ఓబిసి పటిష్టతకు తన సాయ శక్తుల కృషి చేస్తానన్నారు. ఈ విషయంలో ప్రతి ఒక్కరు తనకు సహకరించాలని ఆయన కోరారు. తనకు ఈ పదవిని ఇచ్చినందుకు టీపీసీసీ ఓ బి సి అధిష్టానానికి రాజమూరి శ్రీనివాసులు కృతజ్ఞతలు తెలిపారు.




# చాక్లెట్ తినాలనిపిస్తోందా?

## మీ శరీరం ఏం చెబుతుందో తెలుసా!

చాలా మంది ఒత్తిడి ఎక్కువగా ఉన్నప్పుడు కార్బోహైడ్రేట్ ఫుడ్ తీసుకోవడానికి ఇష్టపడతారు. ముఖ్యంగా, చాక్లెట్స్, స్వీట్స్, కేక్స్, జ్యూసెస్, బేకరీ ప్రొడక్ట్స్ తినడానికి ఎక్కువ ఆసక్తి చూపుతారు. అలాగే, బయట హోటల్‌కు వెళ్లి లార్జ్ మీల్స్ తినడం చేస్తుంటారు. వీటిలో శాచురేటెడ్ ఫ్యాట్స్, ట్రాన్స్ ఫ్యాట్స్ కంటెంట్ ఎక్కువగా ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. అలాగే, ఒత్తిడి కారణంగా ఎక్కువ ఆహారం తీసుకోవడం వల్ల రకరకాల మెటబాలిక్ వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందట. ఒత్తిడి కారణంగా తింటుంటే, ఆ ఒత్తిడిని తగ్గించుకోవడానికి యోగా, ధ్యానం, క్రమం తప్పని వ్యాయామం సహాయపడతాయని అంటున్నారు. కొన్ని అలవాట్ల వల్ల ఈ ఎమోషనల్ ఈటింగ్ చేస్తారట. ఎలాగంటే, రోజూ ఒక చాక్లెట్ తినే అలవాటు ఉండటం, ఎవరైనా తింటుంటే తినాలనిపించడం వంటివి ఎమోషనల్ ఈటింగ్‌ను ట్రిగ్గర్ చేస్తాయంటున్నారు నిపుణులు. బోర్ కొట్టినప్పుడు ఆకలి లేకున్నా తినడం కూడా ఎమోషనల్ ఈటింగ్ కిందకే వస్తుందని చెబుతున్నారు. ఆహారం విషయంలో ఇతరుల ప్రభావం పడి ఇలా తింటుంటారు. కొన్నిసార్లు ఏ పని లేక టైం పాస్ చేయడానికి ఏదో ఒకటి నోట్లో వేసుకుంటారు. ఇలాంటి పరిస్థితులు కూడా ఎమోషనల్ ఈటింగ్‌ను ట్రిగ్గర్ చేస్తాయట. భోజనాల మధ్యలో ఏదైనా తినాలనిపిస్తే, తాజా పండ్లు, నట్స్ లేదా వెన్న లేని పాప్‌కార్న్ వంటి ఆరోగ్యకరమైన చిరుతిండిని ఎంచుకోమని సూచిస్తున్నారు. ఎమోషనల్ ఈటింగ్ వల్ల శరీరానికి అదనపు క్యాలరీలు చేరి శరీరంలో ఫ్యాట్ పెరిగిపోతుంది. దీనివల్ల డయాబెటిస్, గుండె సమస్యలు వచ్చే రిస్క్ ఎక్కువని హెచ్చరిస్తున్నారు. ఎమోషనల్ ఈటింగ్‌ను తగ్గించుకోవడానికి ముందుగా భావోద్వేగాలను అదుపులో పెట్టుకోవాలట. ఒత్తిడిగా ఉన్నప్పుడు ఎక్కువగా ఆహారం తీసుకోకుండా మ్యూజిక్ వినడం, ఫ్రెండ్స్‌తో మాట్లాడటం, వాకింగ్ వంటివి అలవాటు చేసుకోవాలి. దీని వల్ల ఒత్తిడి తగ్గి, ఎమోషనల్ ఈటింగ్ కంట్రోల్ అవుతుంది. అలాగే, తాజా పండ్లు, ఫైబర్ ఎక్కువ ఉండే కూరగాయలు, నట్స్, మజ్జిగ, కొబ్బరి నీళ్లు, నిమ్మరసం, గ్రీన్ టీ, సూప్స్ లాంటివి తీసుకోవాలట. మీ అవగాహన కోసం మేం ఈ సమాచారాన్ని అందిస్తున్నాం. సందేహాలున్న వారు మీ వ్యక్తిగత వైద్యుల సలహాలు తీసుకోవడం మంచిది. వైద్య చికిత్సకు ఇది ఏ మాత్రం ప్రత్యామ్నాయం కాదు.





# జిమ్ మంచిదా? యోగా బెటరా..?

## నిపుణులు ఏం చెబుతున్నారంటే!

ప్రస్తుత కాలంలో వయసుతో నిమిత్తం లేకుండా గుండె జబ్బులు, హార్ట్ ఎటాక్ ప్రమాదాలు వేగంగా పెరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో గుండెను పదిలంగా ఉంచుకోవడానికి వ్యాయామం తప్పనిసరి అని వైద్యులు సూచిస్తున్నారు. అయితే, గుండె ఆరోగ్యానికి జిమ్‌కి వెళ్లి వర్కౌట్లు చేయడం మంచిదా లేక యోగా సాధన చేయడం ఉత్తమమా? అనే సందేహం చాలా మందిలో ఉంటుంది. నిపుణులైన కార్డియాలజిస్టుల ప్రకారం, ఈ రెండూ ఒకదానికొకటి పోటీ కావు..

ఒకదానికి ఒకటి తోడుగా పనిచేసే భాగస్వాములు. ఇంతకీ గుండె ఆరోగ్యానికి జిమ్ లేదా యోగా ఏది మంచిది..? నిపుణుల అభిప్రాయం ప్రకారం, ఆరోగ్యకరమైన గుండెను కాపాడుకోవడానికి జిమ్, యోగా రెండూ అవసరమైనవే. అయితే, అవి పనిచేసే పద్ధతులు భిన్నంగా ఉంటాయి. ఒకదానిని మించి మరొకటి ఎంచుకోవడం కంటే, రెండింటినీ మీ ఫిట్‌నెస్ దినచర్యలో చేర్చుకోవడం మంచిదని నిపుణులు చెబుతున్నారు.

**వ్యాయామం చేయడం వల్ల గుండెకు కలిగే ప్రయోజనం ఏమిటి?:**

వేగంగా నడవడం, జాగింగ్, సైక్లింగ్, రోయింగ్, స్ట్రెంగ్త్ ట్రైనింగ్ వంటి జిమ్ వ్యాయామాలు గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడతాయి. క్రమం తప్పని వ్యాయామం గుండెను బలపరుస్తుంది. శరీరమంతటా రక్తాన్ని ప్రసరింపజేయడంలో దాని సామర్థ్యాన్ని పెంచుతుంది. జిమ్ వర్కౌట్లు గుండె పనితీరును మెరుగుపరుస్తాయి. రక్తపోటును నియంత్రించడంలో సహాయపడతాయి. కొలెస్ట్రాల్‌ను సమతుల్యం చేస్తాయి. అవి బరువును అదుపులో ఉంచడంలో కూడా సహాయపడతాయి. తద్వారా గుండె జబ్బులు, పక్షవాతం వచ్చే ప్రమాదాన్ని తగ్గిస్తాయి.

అవి స్టామినా, ఓర్పును కూడా పెంచుతాయి. క్రమం తప్పని కార్డియో వ్యాయామాలు గుండెను బలపరుస్తాయని, శరీరమంతటా ఆక్సిజన్‌తో కూడిన రక్తాన్ని పంప్ చేసే ప్రక్రియను సులభతరం చేస్తాయని నిపుణులు చెబుతున్నారు.

**గుండెకు యోగా ఎందుకు ముఖ్యం?:**

యోగా శరీర సౌలభ్యాన్ని మెరుగుపరచడం, సరైన శ్వాస, సమతుల్యతను కాపాడుకోవడం, మానసిక ప్రశాంతతపై దృష్టి పెడుతుంది. కార్డియో వ్యాయామాల వలె యోగా ఏరోబిక్ ఫిట్‌నెస్‌ను అందించనప్పటికీ, ఇది గుండె ఆరోగ్యానికి అనేక ఇతర విధాలుగా ప్రయోజనకరంగా పరిగణించబడుతుంది.

యోగా ఒత్తిడి, ఆందోళనను తగ్గించడంలో సహాయపడుతుంది. ఇది ఒత్తిడి హార్మోన్లను తగ్గించడంలో సహాయపడుతుంది. ఇది శరీర సౌలభ్యాన్ని, భంగిమను మెరుగుపరుస్తుంది. శ్వాస సామర్థ్యాన్ని మెరుగుపరుస్తుంది. మంచి నిద్రను ప్రోత్సహిస్తుంది. గుండె జబ్బులకు ఒత్తిడి ఒక ప్రధాన కారణమని నిపుణులు చెబుతున్నారు. యోగా మనస్సును, నాడీ వ్యవస్థను ప్రశాంతపరచడం ద్వారా ఈ ప్రమాదాన్ని తగ్గించడంలో సహాయపడుతుంది.

**కేవలం యోగా చేయడం వల్ల గుండె ఆరోగ్యంగా ఉండగలదా?:**

యోగా వల్ల అనేక శారీరక, మానసిక ప్రయోజనాలు ఉన్నప్పటికీ, గుండె సామర్థ్యాన్ని గణనీయంగా మెరుగుపరచడానికి అవసరమైన ఏరోబిక్ వ్యాయామాన్ని కేవలం యోగా మాత్రమే శరీరానికి అందించదని నిపుణులు అంటున్నారు. నిపుణుల ప్రకారం, ఆరోగ్యంగా ఉన్నవారు ప్రతి వారం కనీసం 150 నిమిషాల పాటు వేగంగా నడవడం, జాగింగ్ లేదా సైక్లింగ్ వంటి మధ్యస్థ తీవ్రత గల వ్యాయామం చేయాలి. మెరుగైన ఫిట్‌నెస్, గుండె ఆరోగ్యం కోసం యోగాను ఇతర శారీరక కార్యకలాపాలతో కలిపి చేయడం కూడా ముఖ్యం.

**గుండెను ఆరోగ్యంగా ఉంచుకోవడానికి ఎలాంటి వ్యాయామం చేయాలి?:**

జిమ్, యోగాలో ఒకదాన్ని ఎంచుకోవాల్సిన అవసరం లేదని హృద్రోగ నిపుణులు చెబుతున్నారు. మీ ఫిట్‌నెస్ దినచర్యలో రెండింటినీ చేర్చుకోవడం ఉత్తమం.

ఒక సమతుల్య ఫిట్‌నెస్ ప్రణాళికలో వేగంగా నడవడం, జాగింగ్, సైక్లింగ్ లేదా ఈత వంటి ఏరోబిక్ వ్యాయామాలు, వారానికి కనీసం రెండు రోజులు శక్తి శిక్షణ, కోలుకోవడానికి, ఒత్తిడిని తగ్గించుకోవడానికి యోగా ఉంటాయి. ప్రతిరోజూ సాగదీసే (స్ట్రెచింగ్), శ్వాస వ్యాయామాలను కూడా చేర్చుకోవాలి. ఈ దినచర్య గుండె ఆరోగ్యాన్ని, కండరాల సౌలభ్యాన్ని, మానసిక ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి సహాయపడుతుంది.



# జిమ్, డైటింగ్ అవసరం లేదు

### ఈ చిన్న మార్పులతో బరువు తగ్గడం చాలా ఈజీ..

**బరువు తగ్గాలని జిమ్‌లలో చేరి అలసిపోతున్నారా? కడుపు మార్చుకుని డైటింగ్స్ చేస్తున్నా ఫలితం లేదా? అయితే అస్సలు టెన్షన్ వద్దు.. వెయిట్ లాస్ అవ్వడానికి కఠినమైన రూల్స్ అవసరం లేదంటున్నారు నిపుణులు. మన రోజువారీ అలవాట్లలో చేసుకునే 3 చిన్న మార్పులతో ఈజీగా స్లిమ్‌గా ఎలా మారచ్చో ఈ స్టోరీలో తెలుసుకుందాం..**

నేటి ఉరుకుల పరుగుల జీవితంలో చాలా మందిని వేధిస్తున్న ప్రధాన సమస్య అధిక బరువు. బరువు తగ్గడం కోసం రాత్రి రాత్రికే కఠినమైన డైటింగ్స్ చేయడం, జిమ్‌లలో గంటల తరబడి చెమటలు చిందించడం చేస్తుంటారు. అయితే బరువు తగ్గడానికి కఠినమైన నియమాలు అవసరం లేదని.. మన దైనందిన జీవితంలో చేసుకునే చిన్న చిన్న మార్పులే ఇందుకు ఉత్తమ మార్గమని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. ఒకే రోజులో మ్యాజిక్ జరగదు కాబట్టి లాంగ్ టర్మ్‌లో ఫిట్‌గా ఉండటానికి వైద్య నిపుణులు సూచిస్తున్న ఆ 3 సింపుల్ అండ్ పవర్‌ఫుల్ లైఫ్‌స్టైల్ మార్పులు ఏంటో తెలుసుకుందాం..

### రాత్రి పూట స్వీట్ క్రేవింగ్స్‌కు ఇలా చెక్ పెట్టండి

చాలా మందికి రాత్రి భోజనం చేసిన తర్వాత లేదా అర్ధరాత్రి పూట సడన్‌గా స్వీట్లు, చాక్లెట్లు లేదా కేకులు తినాలనే కోరిక కలుగుతుంది. బరువు పెరగడానికి ఇది ఒక ముఖ్య కారణం. ఈ అలవాటును అదుపు చేయడం చాలా మందికి ఒక పెద్ద సవాలు. అయితే ఇలాంటి సమయాల్లో అధిక క్యాలరీలు ఉండే చాక్లెట్లకు ప్రత్యామ్నాయంగా ప్రకృతి సిద్ధమైన పండ్లను ఎంచుకోవాలని న్యూట్రిషనిస్టులు సలహా ఇస్తున్నారు. ఉదాహరణకు.. ఒక ఆపిల్ ముక్కపై కొద్దిగా నట్స్ బటర్ రాసుకుని తినడం వల్ల శరీరానికి ఎలాంటి హాని జరగదు. పైగా తక్కువ క్యాలరీలతోనే స్వీట్ తినాలనే కోరిక తీరుతుంది.

### డైట్ ప్లాన్ – క్యాలరీల లెక్క

ఆరోగ్యకరమైన వెయిట్ లాస్ కోసం సరైన ఆహార నియమాలతో పాటు రోజువారీ వ్యాయామం సమపాళ్లలో ఉండాలి. ఇందుకోసం మీ రోజువారీ భోజనాన్ని ఇలా ప్లాన్ చేసుకోండి..

**ఉదయపు అల్పాహారం :** బ్రేక్‌ఫాస్ట్‌ను ఎట్టిపరిస్థితుల్లోనూ స్కిప్ చేయకూడదు. ఇది పూర్తిగా, పోషకాలతో నిండి ఉండాలి.

**మధ్యాహ్న భోజనం :** లంచ్ ఎప్పుడూ మితంగా ఉండాలి.

**రాత్రి భోజనం:** డిన్నర్ చాలా తేలికగా, తక్కువ క్వాంటిటీలో ఉండాలి.

ముఖ్యంగా నూనెలో వేయించిన ఫ్రైలు, కొవ్వు పదార్థాలను పక్కన పెట్టి.. ఆకుకూరలు, కూరగాయలు, గుడ్డు తెల్లసొన వంటి ప్రోటీన్, ఫైబర్ ఎక్కువగా ఉండే ఆహారానికి ప్రాధాన్యత ఇవ్వాలి.

### ఒకే రోజులో మార్పు రాదు.. కన్సిస్టెన్సీ ముఖ్యం

శరీరంలో మార్పులు అనేవి ఒకే రోజులో లేదా ఒకే రాత్రిలో జరిగిపోవు. అందుకే నెలకు 10 కిలోలు తగ్గాలి లాంటి భారీ లక్ష్యాలు పెట్టుకోకుండా.. వారంతపు ప్రాతిపదికన చిన్న చిన్న లక్ష్యాలను నిర్దేశించుకుని పనిచేయాలి. ఎప్పుడో ఒకసారి వ్యాయామం చేయడం వల్ల ఎలాంటి ప్రయోజనం ఉండదు. నిరంతరాయంగా, ప్రతిరోజూ చేసే చిన్నపాటి వ్యాయామం మాత్రమే శరీరంలో మెటబాలిజం రేటును పెంచి, కొవ్వును వేగంగా కరిగిస్తుంది. అలసట పడకుండా ఈ సింపుల్ అలవాట్లను లైఫ్‌స్టైల్‌గా మార్చుకుంటే దీర్ఘకాలిక ఆరోగ్యం మీ సొంతం అవుతుందని వైద్య నివేదికలు స్పష్టం చేస్తున్నాయి.

(గమనిక: ఇక్కడ ఇచ్చిన సమాచారం కేవలం అవగాహన కోసం మాత్రమే. దీనిని మేము నిర్ధారించడం లేదు. జీవన శైలి, ఆహార మార్పులు చేసుకునే ముందు నిపుణులను సంప్రదించడం మంచిది.)



